# నవతెలంగాణ

## మెదక్

1

మంగళవారం | 03 డిసెంబర్ 2024 | www.navatelangana.com


## ఎస్సీ ఎస్టీ రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

జిల్లా నలుమూల నుంచి వచ్చిన ఎస్సీ ఎస్టీ రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పంబాల దుర్గాప్రసాద్, అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్‌లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరికి సోమవారం వినతి పత్రం అందజేశారు. అలాగే సంగారెడ్డి డీఆర్డీఏ ప్రాంగణ సముదాయంలోని వ్యాపార దుకాణల్లోఎస్సీ, ఎస్టీ లకు ప్రాధాన్యాత ఇవ్వాలని, అద్దె అడ్వాన్స్ విషయంలో రాయితో వారికి కేటాయించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పరమేశ్వర్ గౌడ్ వివరాల మేరకు.. అమీన్పూర్ మండలం శ్రీవాణినగర్ లో షేక్ మోర్ వాలి, సహదేవ్ రాజ్, రవీందర్, దుర్గారెడ్డి లు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీసులు పట్టుకు న్నారు. వారి వద్ద నుంచి 46 బాటిల్స్(7,74 లీటర్లు) మద్యం రవాణాకు వినియోగిస్తున్న మూడు స్కూటీలు స్వాధీనంచేసుకున్నారు. వారిని అమీన్పూర్ తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు.

### ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వాహనాల వేలం

వివిధ గంజాయి రవాణా కేసులో పట్టుబడ్డ మూడు బైకులను నేడు వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ తెలిపారు. ఆసక్తి గలవారు నేటి ఉదయం 10 గంటలకు పటాన్ చెరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో జరిగే వేలంలో పాల్గొనాలన్నారు.

# వర్గ పోరాటాలకు కామ్రేడ్స్ సిద్ధం

- రెండు రోజులపాటు అట్టహాసంగా జిల్లా మహాసభలు
- హాజరైన రాష్ట్ర నాయకత్వం




**నవతెలంగాణ-గజ్వేల్**

పోరాటాల పురిటిగడ్డ గజ్వేల్ ఎర్రజెండాలతో నిండిపోయింది. అమరులను స్మరిస్తూ, వాళ్ల ఆశయాల సాధనకు పోరాటాలు చేస్తామంటూ కామ్రేడ్‌లు ఒక్కటిగా నినదించారు. చిన్నలు, పెద్దలు అనే తేడా లేకుండా శ్రమైక జీవుల జెండాను చేత పట్టుకొని సెల్యూట్‌లు పలికారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు గజ్వేల్ పట్టణంలో ఈనెల ఒకటి ,రెండు తేదీల్లో అట్టహాసంగా నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ మహాసభలకు జిల్లాలోని 133 మంది ప్రతినిధులు హాజరై పాల్గొన్నారు. ఇందులో 29 మంది మహిళలు ఉండగా మిగతావారు పురుషులు ఉన్నారు. మహాసభల మొదటి రోజు పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ప్రారంభించిన ప్రతినిధుల సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు పర్యవేక్షణ గావించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ మహాసభల్లో భవిష్యత్ ఉద్యమ కర్తవ్యాలను చర్చించారు..

**భవిష్యత్ కర్తవ్యాల గురించి చర్చ..**

జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి గత మూడేళ్ల కాలంలో నిర్వహించిన పోరాటాలను వివరిం చారు. సీపీఐ(ఎం) పోరాటాల ద్వారా బాధితులకు కలిగిన ఉపశమనాన్ని తెలియజేశారు. ప్రతినిధులు తమ మండలాల్లో నిర్వహించిన పోరాటా లను నివేదించారు. రెండో రోజు భవిష్యత్ కర్తవ్యాలను జిల్లాలో నెలకొన్న సమస్య పరిష్కారానికి చేయాల్సిన కృషిని గురించి సందేశాలు ఇచ్చారు. సిద్దిపేట జిల్లాలో ప్రముఖ ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి గురించి, వారికి ప్రభుత్వాలు కల్పించాల్సిన వసతుల గురించి, యువత ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారితా అంశాలు మొదలైన వాటిని చర్చించారు. యువత, మహిళ, కార్మిక, కర్షక పోరాటాలకు బలమైన పునాదులు సీపీఐ(ఎం) భవిష్యత్తులో వేయనున్నట్లు బలమైన పోరాటాలు నిర్వహించనున్నట్లు ఈ వేదిక నుంచి ప్రకటించారు.

**దప్పుల చప్పుళ్ళకు చిన్నారి సై.**



బహిరంగ సభ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు దప్పుల చప్పులతో సందడి చేశారు. గజ్వేల్ నగరంలో దరువులు వేస్తూ ఎర్రజెండాను ఎత్తుకొని ఉత్తేజపరిచారు..

**ఆహా అనేలా..**

ప్రతినిధులకు చక్కటి భోజనాలు రెండు రోజులపాటు నిర్వహించిన మహాసభ సభల్లో ప్రతినిధులకు చక్కటి భోజనాలను ఏర్పాటు చేశారు. కార్మిక విద్యార్థి సంఘాల నాయకులు వీటిని ఏర్పాటు చేయడంలో కృషి చేశారు. సభకు వచ్చిన కార్మిక కర్షకులకు పార్టీ అభిమానులకు ఆతిథ్యం ఇచ్చినందుకు నిర్వాహకులకు అతిథులు అభినందనలు తెలిపారు. ఎప్పుడు లేనివిధంగా కార్మికులు కర్షకులు భారీ సంఖ్యలో కదిలి రావడం గజ్వేల్‌లో చర్చాంశంగా మారింది. గతంలో అనేక పార్టీలు ర్యాలీలు సభలు నిర్వహించినప్పటికీ అంతకుమించి కమ్యూనిస్టు ఉద్యమానికి సై అని ముందుకు కదిలి వచ్చారు.

**19 మందితో నూతన కమిటీ**

మూడో జిల్లా మహాసభల్లో మొత్తం 19 మంది జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో తిరిగి చేర్యాల ప్రాంతానికి చెందిన ఆముదాల మల్లారెడ్డి జిల్లా కార్యదర్శిగా మరోసారి ఎన్నికయ్యారు.

## పేదల కోసం ఎర్రజెండా బాటలో...

**నవతెలంగాణ-గజ్వేల్**

పేదల కోసం ఎర్రజెండా బాటలో అన్నదమ్ములు, తండ్రి కొడుకులు, భార్యాభర్తలు ముందుకు సాగుతున్నారు. కేసులు సైతం లెక్కచేయకుండా అనేక ఉద్యమాల్లో పాల్గొని పేదలు, కార్మికులు, కర్షకుల సమస్యల సాధన కోసం కొన్ని కుటుంబాలు కమ్యూనిస్టు పార్టీలో ఇమిడిపోయాయి. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లాలో పలు కుటుంబాలు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి కొనసాగుతున్నాయి.

**నిర్వాసితుల కోసం జైలుకి వెళ్లినా...**
**-గొడ్డు బర్ల భాస్కర్. దుబ్బాక**



మల్లన్న సాగర్ ఉద్యమ సమయంలో నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని ఇవ్వకపోతే భూములు ఇవ్వలేమని నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా నిలిచారు. సిద్దిపేట జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక ప్రాంత నాయకులు గొడ్డు బలరా భాస్కర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. 15 రోజులపాటు జైలు జీవితాన్ని అనుభవించారు. ఏదేమైనా నిర్వాసితుల కోసం ఎంతటికైనా తెగించి పోరాటం చేశారు. సిద్దిపేట జిల్లా సిపిఎం కమిటీలో మరోసారి చోటు దక్కింది.

**ప్రజా పోరాటాలతోనే...**
**-చొప్పరి రవికుమార్-శిరీష దంపతులు, బెక్కల్, దూల్మిట్ట మండలం**



ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో పనిచేసి సమ సమాజ స్థాపనలో భాగంగా కులాంతర ప్రేమ వివాహం చేసుకొని పార్టీలో పూర్తి కాలం కార్యకర్త లుగా కొనసాగుతున్నారు. దంపతులకు ఇద్దరికీ సీపీఐ(ఎం) జిల్లా కమిటీలో చోటు దక్కింది. ప్రజా పోరాటాల్లోనే నిజమైన తృప్తి ఉందని ఆ దంపతులు అన్నారు. తమ కుటుంబం కమ్యూనిస్టు పార్టీతోనే ప్రయాణం కొనసాగుతుంది.

**ఎదల కోసం ఎర్రజెండాతోనే తండ్రీ కొడుకులు**
**-తాండూరి మల్లేశం, భరత్ కుమార్, కొమురెల్లి మండలం రాంసాగర్.**



పేదల కోసమే తాను ఎర్రజెండా పట్టాను, తన కొడుకు ఎర్రజెండా పట్టాడు. కమ్యూనిస్టు పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని భావించి దశాబ్దాల కాలంగా పార్టీతోనే ఉంటున్నాం. పేదల కష్టాలు తీర్చుకొని సాధ్యమైనంత వరకు తీర్చుతున్నాం. తనతో పాటు తన కొడుకు తాడూరి భరత్ కుమార్ కూడా పార్టీలోనే కొనసాగుతున్నారు. ఎర్రజెండా పేదలకు అండగా ఉంటుంది.

## పౌర హక్కుల దినోత్సవం పకడ్బందీగా నిర్వహించాలి

- డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్
- జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్**



ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం ఏదో ఒక గ్రామంలో పకడ్బందీగా జరపాలని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా దళిత బహుజన ఫ్రంట్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరవేణులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య ఏకసభ్య కమిషన్ సిఫారసు మేరకు పౌర హక్కుల దినోత్సవాన్ని ఆర్ఐ, కానిస్టేబుల్‌లు పాల్గొని నామమాత్రంగా జరుపుతూ తద్వారా సమాజంలో అసమానతలను అశాంతిని అరికట్టి కుల,మత బేధాలను పాటించవద్దని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కానీ పౌర హక్కుల దినోత్సవంలో తప్పకుండా స్థానిక తహసీల్దార్, ఎస్ఐలు పాల్గొని పకడ్బందీగా ప్రణాళిక బద్ధంగా జరపాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రణాళిక బద్ధంగా జరిగేలా ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. పరాకుల దినోత్సవం సక్రమంగా నిర్వహించాలన్నారు.

## డిసెంబర్ 4న ఎస్సీ వర్గీకరణ బహిరంగ విచారణ

**నవతెలంగాణ-సంగారెడ్డి**

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ ఈనెల 4న విచారణ కమిషన్ డా.జస్టిస్ షమీమ్ అక్తర్ షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్, సంగారెడ్డి సిద్దిపేట పరిధిలో బహిరంగ విచారణకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెదక్, సంగారెడ్డి సిద్దిపేట ఎస్సీ కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో హాజరై తమ తమ వినతులు ఇవ్వాలని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులను కోరారు. ఈ విచారణ ఈనెల 4న ఉదయం 11:00 గంఎల నుండి మధ్యాహ్నం 2:00 గంఎల వరకు ఉంటుందన్నారు.

## నేటి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నవతెలంగాణ-జిన్నారం**



మండలం పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలో నేడు(మంగళవారం) ఆర్కె ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ ఆధ్వర్యంలో ఆర్‌వీఎం ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దండే రమాకాంత్ మాట్లాడుతూ.. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గడ్డపోతారం, కిష్టయ్యపల్లి, అలీనగర్, వావిలాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరయ్యేందుకు గ్రామాల వారిగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, మధుమేహం,కంటి సంరక్షణ పరీక్షలు, కార్డియాలజీ, పల్మోనాలజీ, క్యాన్సర్,మోకాళ్ల కీళ్ల నొప్పులు తదితర చికిత్సల పై సంబంధిత విభాగాల డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు.

## ప్రజాపాలన, విజయోత్సవాలపై కళాప్రదర్శన



**నవతెలంగాణ-మనూర్**

కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డీపీఆర్ఓ) ఆదేశాలతో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం కొమ్ముల శేఖర్ గౌడ్‌తో పాటు ఎనిమిది మంది కళాకారుల బృందం మనూర్ మండలకేంద్రం, పుల న్కుర్తి, మాయికోడ్ గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాల కళాయాత్ర, అభివృద్ధి కార్యక్రమాలపైన సోమవారం కళా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మదన్ సింగ్, రవీందర్, రాజు, ఆగమయ్య, శశిప్రియ, స్వప్న పాల్గొన్నారు.

## వసతి గృహ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ-వట్‌పల్లి**

మండల పరిధిలోని దేవునూర్ వసతిగృహ ఇన్‌ఛార్జ్ వార్డన్‌పై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ నర్సింలు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. రెగ్యులర్ వార్డెన్ లేకపోవడంతో.. ఇన్‌చార్జి వార్డెన్ వారానికి ఒకసారి కూడా విద్యార్థుల వద్దకు రావడం లేదన్నారు. దాంతో మెనూ ప్రకారం భోజనం అందడం లేదన్నారు. వసతి గృహంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే రెగ్యులర్ వార్డెన్ నియమించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## బెల్ట్ షాపుపై పోలీసుల దాడి

**నవతెలంగాణ-నంగునూరు**

అనుమతి లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న నిర్వాహకునిపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాలపేట ఎస్సై ఆసీఫ్ తెలిపారు. నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద గ్రామానికి చెందిన అనగోని కిషోర్ అనే వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నాడని సమాచారం మేరకు దాడి చేసి 5.46 మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనుమతి లేకుండా బెల్ట్ షాపు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బెల్ట్ షాపు నిర్వాకుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## అక్షయపాత్ర భోజనం పరిశీలించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**అక్షయపాత్ర నిర్వాహకులపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించారు. భోజనం సరిగ్గా లేకపోవడంతో కలెకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టలేకపోతున్నారని మండిపడ్డారు. ఉడికి ఉడకని పప్పు అలాగే కూరగాయలు కోయకుండానే వంట చేసి పెడుతున్న పరిస్థితి అక్షయపాత్రలో కనిపిస్తుందన్నారు. అక్షయపాత్ర భోజనం బాగోలేదని చాలామంది విద్యార్థులు తినలేకపోయారన్నారు. అక్షయపాత్ర నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. విద్యార్థులు అనారోగ్యాలకు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్ గౌడ్ , నవీన్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు వాహనాల అదే చెల్లించాలి

**నవతెలంగాణ-సంగారెడ్డి**

వందరోజుల కంటి వెలుగు ప్రోగ్రాం లో వాహనాలకు అద్దె చెల్లించాలని కలెక్టర్‌కు వాహనదారులు వినతి పత్రం అందజేశారు. .15.1.2023 నుండి 15.06.2023 వరకు 100 రోజుల ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని, కొందరికి 45 రోజులకు, 30 రోజులకు డబ్బులు చెల్లించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. తమకు రావాల్సిన డబ్బులు వచ్చే విధంగా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహేందర్, జగన్నాథ్, సుభాష్ తదితరులు ఉన్నారు.

## రాంసాని పల్లి వద్ద బస్టాప్ ఏర్పాటు

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**నవతెలంగాణ-జోగిపేట**



అందోల్ మండలం రాంసానిపల్లి బస్ స్టాప్ ను ఆర్ టి ఎస్ సి అధికారులు సోమవారం ఏర్పాటు చేశారు. బస్టాప్ కొన్ని రోజులుగా లేకపోవడంతో ఐదు గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆర్టీసీ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణ ఖేడ్ డిపోకు చెందిన అధికారులు రాంసాని పల్లి చౌరస్తా వద్ద బస్టాప్ బోర్డును ఐదు గ్రామాల పెద్దలు, విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులు ఇక్కడ ఆగుతాయని ఆర్టీసీ డిఎం మల్లేశం తెలిపారు. బస్టాప్ ఏర్పాటుతో రాంసానిపల్లి, ఎర్రారం, నేరడిగుంట, రాంసాని పల్లి తండా, కిచ్చన్నపల్లి గ్రామాలకు చెందిన ప్రయాణికులకు ఉపయోగపడుతుంది. నారాయణ ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం చొరవతో బస్టాప్ ఏర్పాటు అయ్యిందని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పెద్దలు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**నవతెలంగాణ-జోగిపేట**



అందోల్ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు సోమవారం శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలలో శబరిమలకు బయలుదేరారు. స్వాములు శబరి యాత్ర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కోకా కోల వద్ద కాంగ్రెస్ నాయకుల కోట్లటా

- ఒక్క సారిగా కంపెని వద్ద తోపులాట
- గజ్వేల్ కాంగ్రెస్‌లో వర్గ పోరు



**నవతెలంగాణ-మర్కుక్ ,ములుగు**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండతిమ్మాపూర్‌లో నూతనంగా నిర్మించిన హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫాక్టరిని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇంచార్జి కొండ సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి వర్గం నాయకులను కాదని, కాంగ్రెస్ నేత బండారు శ్రీకాంత్ రావు వర్గీయులను కంపనీ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారని నర్సారెడ్డి అనుచరులు గజ్వేల్ టైగర్ నర్సారెడ్డి జిందాబాద్ అంటూ, పోలీసులు డౌన్..డౌన్..అంటూ నినాదాలు చేశారు. దీంతో కంపనీ శిలా ఫలకం ప్రారభించాగానే ,సీఎం, మంత్రులు కంపనీలో పలు ప్లాంట్లను పారంభిచాడానికి వెళ్ళారు. తనను, తన వర్గీయులను కాకుండా ఐటీ మంత్రి శ్రీదర్ బాబు ప్రోద్భలంతో కాంగ్రెస్ నేత బండారు శ్రీకాంత్ రావు వర్గాన్ని పిలిచారాని శిలా ఫలకం ప్రారంబించాగానే నర్సారెడ్డి వెనుదిరిగి తన వర్గీయుల వద్దకు చేరుకున్నారు. దీంతో నర్సారెడ్డి వర్గీయులు అతనికి అనుకూలంగా నినాదాలు చేస్తూ, మంత్రి శ్రీధర్ బాబు, బండారు శ్రీకాంత్ రావుతో కూడున ఫ్లెక్సీలను చింఎ వేయటంతో ఉద్రిత వాతావరణం నెలకొంది. కొంది సేపు పోలీసులకు, నర్సారెడ్డి వర్గీయులకు తోపులాట జరిగింది. పోలీసులు నర్సారెడ్డి వర్గీయులను ఎంత వారించిన ఫలితం లేకుండా పోయింది. దీంతో జిల్లా సీపీ అనురాధ ,పోలీసు అధికారులు నర్సారెడ్డికి నచ్చజేప్పి కంపనీలో ఉన్న సీఎం దగ్గరకు తీసుకెళ్ళడంతో సమస్య సద్దుమణిగింది.

## లెప్రసి, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలి

**డబ్బులు చెల్లించే వరకు లేప్రోసి సర్వే నిర్వహించబోం**

**డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ ఎదుట ధర్నా**

**నవతెలంగాణ-సంగారెడ్డి**




ఆశా వర్కర్స్‌కి లేప్రసి, పల్స్ పోలియో, పెండింగ్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో డీఎంఅండ్ హెచ్ఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పెండింగ్ డబ్బులు చెల్లించే వరకు సర్వేలు చేయబోమని డిఎంహెచ్ఓకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్ గత 20 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా కనీస వేతనం లేదన్నారు. కానీ సర్వేల పేరుతో అనేక రకంగా పనులు చేయిస్తున్నారన్నారు. గత రెండేండ్ల లెప్రసీ, పల్స్, పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించకుండానే మళ్లీ సర్వే చేయాలనడం సరికాదన్నారు. పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తామని లేకుంటే సర్వే నిర్వహించబోమన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఆశ వర్కర్స్‌కు ఫిక్సడ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈఎస్ఐ, పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్స్ వేతనాలపై చర్చించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. లేని యెడల మరో పోరాటం తప్పదని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకులు ప్రశాంతి, గంగా, వీరమని, శశికళ, లక్ష్మి, హైమావతి, లావణ్య, శిరీష, శశిరేఖ, లక్ష్మీనరసింహ, ప్రసన్న, యాదమ్మ, రాణి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థుడిని చెట్టుకు వేలాడదీసి కొట్టిన ప్రిన్సిపాల్

- చదువు రావట్లేదని దారుణం
- ఆలస్యంగా వెలుగులోకి..
- పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన



**నవతెలంగాణ-వట్‌పల్లి**

చదువులో వెనకబడి ఉన్నాడని ఓ విద్యార్థుడిని ప్రయివేటు పాఠశాల ప్రిన్సిపాల్ చెట్టుకు వేలాడదీసి కొట్టాడు. చిన్నారి నీరసంగా ఉండటంతో ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. దాంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్ద సోమవారం రోజున నిరసన చేపట్టారు. ఈ ఘటన వట్‌పల్లి మండల కేంద్రంలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

ఉమ్మడి మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని చిల్వేర గ్రామానికి చెందిన అంజమ్మ, రాముల దంపతుల కుమారుడు నవీన్ వట్‌పల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. అయితే నవీన్ చదువులో వెనకబడ డంతో గతనెల 30న పాఠశాల ఆవరణంలో చెట్టుకు కట్టేసి ప్రిన్సిపాల్ కర్రతో కొట్టాడు. ఆరోజు సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన అతడు నీరసంగా ఉన్నాడు. సోమవారం రోజున పాఠశాలకు వెళ్లామని తల్లిదండ్రులు చెప్పగా.. ప్రిన్సిపాల్ తనను కొట్టాడని, ఆ పాఠశాలకు వెళ్లనని చెప్పడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అలాగే బాలుడి ఒంటిపై గాయాలు కనిపించాయి. దాంతో బాలుడు తల్లిదండ్రులతోపాటు బంధువులు పాఠశాల వద్దకు వెళ్లి సుమారు రెండు గంటల పాటు నిరసన చేపట్టారు. చివరకు ఎస్ఐ విఠల్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రిన్సిపాల్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి.. బాలుడి తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. అదేవిధంగా మండల విద్యాధికారి గోవిందరెడ్డి పాఠశాలకు చేరుకొని ఘటన గురించి ఆరా తీశారు. ప్రిన్సిపాల్ వైఖరి పై అసహనం వ్యక్తం చేస్తూ..ఈ విషయాన్ని డిఈఓకు నివేదిక పంపుతామ న్నారు. నాలుగైదు నెలలుగా విద్యార్థి నోట్‌బుక్, టెక్స్ట్ బుక్, హోం వర్క్‌లో వెనుక పడుతుండడంతో విద్యార్థుడిని భయ పెట్టేందుకుఅలా చేసినట్టు ప్రిన్సిపాల్ షేక్ హైమద్ ఒప్పుకొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్‌లు 50శాతం పెంచాలి

**నవతెలంగాణ-సంగారెడ్డి**



బీసీలకు రిజర్వేషన్ లు 50శాతం పెంచి ఏ బి సి డిలుగా వర్గీకరణ చేయాలని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ డెడికేటెడ్ కమిషన్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. జనాభాలో ఏబై శాతం పైగా ఉన్నప్పటికీ రాజకీయ రిజర్వేషన్‌లలో వెనుక బడి ఉన్నామన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ప్రభుత్వల ఎన్నికలు అయిన పంచాయతీలు, మున్సిపాల్టీలు, ఇతర చట్ట సభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించి, బిసి రిజర్వేషన్ లను ఏ బి సి డి లు గా వర్గీకరణ చేసి రాజకీయ ప్రాతినిధ్యం లేని బి సి కులాలకు రిజర్వేషన్‌లు కల్పించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు వెంకట హరిహర కిషన్, మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు అంబదాస్, కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాయిలు, మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, లింగ బలిజ సమాజం మల్లికార్జున్ పాటిల్, వీర శైవ లింగాయత్ నాయకులు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**నవతెలంగాణ-నంగునూరు**




రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు రాజగోపాలపేట ఎస్ఐ ఆసీఫ్ తెలిపారు. నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన ఆసర్ల నర్సింలు(41) నవంబరు 20 న దర్గపల్లి నుంచి బద్దిపడగకు ఆటోలో వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు వెంటనే అతన్ని సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మేధస్సును గుర్తించడానికి ప్రతిభ పరీక్షలు

**నవతెలంగాణ-దౌల్తాబాద్**



తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల మేధస్సును గుర్తించడం జరిగిందని తెలంగాణ గణిత ఫోరం మండల అధ్యక్షులు షకీల్ భాష అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ప్రతిభ పరీక్షలు, క్విజ్ పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుప్రియాల్‌లోని ఈ.అనూష, ద్వితీయ స్థానం జి.కృష్ణవేణి, తృతీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్ పూర్ షేక్ రహ్మాత్ ఉన్నిస. తెలుగు మీడియంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొమ్మాటలోని ఏ. ఆకాంక్ష, ద్వితీయ స్థానం ఈ. చందన తృతీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర దౌల్తాబాద్ ఏ. రామ్ చరణ్ విద్యార్థులు గెలుపొందారు. వీరు డిసెంబర్ 11న సిద్దిపేట జిల్లా కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అఫ్జల్ హుస్సేన్, ఉపాధ్యాయులు నరసింహులు సుధాకర్ రాజయ్య జంపన్న మహిపాల్ మహేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నల్తూరులో క్రషర్ ఏర్పాటు చేయొద్దు

### కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని నల్తూరు గ్రామంలో కంకర క్రషర్లు ఏర్పాటు చేయొద్దంటూ గ్రామస్తులు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రాలు అందజేశారు. క్రషర్లు ఏర్పాటయితే గ్రామీణ జీవనం దెబ్బ తినడంతో పాటు ప్రజారోగ్యానికి కూడా ముప్పు వాటిల్లుతు ందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడినుంచి మండల కేంద్రమైన జిన్నారంలోని తహసీల్ కార్యాలయానికి చేరుకుని.. క్రషర్లు వద్దు ప్రజలను కాపాడండి అంటూ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ బిక్షపతికి క్రషర్లు వద్దంటూ అందజేశారు. పోలీసు ఈ నిరసనలో నల్తూరు మాజీ సర్పంచ్‌లు జనార్దన్, పెంటయ్య, నాయకులు నాయికోటి రాజేష్, భీమావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 43 ఫిర్యాదులు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ మాధురి (రెవెన్యూ), ట్రెయినీ కలెక్టర్ మనోజ్, డీఆర్ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాల్టీలో స్వచ్ఛత వాల్ పెయింటింగ్‌ను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్, ఆర్డిఓ, తహసీల్దార్ మునిసిపల్ కమిషనర్ జే.జేగ్జీవన్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడ్రోజుల పాటు ఉచితంగా కేసీఆర్ సినిమా



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల శ్రీవెంకటేశ్వర థియేటర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తన సొంత ఖర్చుతో మూడ్రోజుల పాటు కేసీఆర్ సినిమాను ప్రదర్శింపజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలు ఉచితంగా వీక్షించాలని తెలిపారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పటాన్చెరు నియోజకవర్గ నాయకులు ఆదర్శ్ రెడ్డి, కొలను బాల్ రెడ్డి, జి వెంకటేశం గౌడ్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, తుపాకుల రాజు, తో పాటు పలువురు ఉద్యమకారులు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాక్ చర్చిలో ఘనంగా ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని పోతిరెడ్డిపల్లి శివారులలోని కందిలోగల రాక్ చర్చిలో స్త్రీల ప్రత్యేక క్రిస్మస్ కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. సంఘంలోని స్త్రీల నాట్యవలతో క్రిస్మస్ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ నలిని పమ్మి రాజ్ పాల్ పొంది దేవుని వాక్యాన్ని అందించారు. ఈ నెలలో ప్రతి ఆదివారం కూడా ఒక క్రిస్మస్ ఆదివారంగా పురుషుల క్రిస్మస్, పిల్లల క్రిస్మస్, యవనస్తుల క్రిస్మస్ కార్యక్రమాలు జరుగుచున్నాయని సంఘ కాపరి పాస్టర్ ఎం. ఏసు పాల్ తెలిపారు.

## హెల్త్ సబ్ సెంటర్‌కు భూమి పూజ



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించబోతున్న ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మంతూర్ సుధాకర్ రెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇ ఇ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, పి ఎస్ సి దుర్గయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాదీర్ మియా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



నవతెలంగాణ-న్యాల్‌కల్

మిర్జాపూర్(బి) జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2005-2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ కలయికను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడం పట్ల వారి తోటి మిత్రులు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. పాటలు, డ్యాన్సులతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మారుతి రాథోడ్, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, కృష్ణ, కవిత, అనిల్, విద్యార్థులు ఉన్నారు.

## రుణమాఫీపై రైతులు ఆందోళన చెందొద్దు



నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల లోపు మాత్రమే రుణమాఫీ చేపట్టిందని.. రుణమాఫీ ఒక నిరంతర ప్రక్రియ అని రైతులు ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయ అధికారి అబినాష్ వర్మ సూచించారు. ఇప్పటివరకు మండలంలో 7424 మంది రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరిందన్నారు. రూ.79 కోట్ల 58 లక్షల రుణమాఫీ చేసినట్టు చెప్పారు. ఆధార్ పేరులో తప్పులు, మృతి చెందిన రైతులకు రుణాలు మాఫీ జరగలేదన్నారు. 2 లక్షల పైబడిన రుణాలు ఉన్న రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన గడువులో రుణమాఫీ జరుగుతుందన్నారు. రుణమాఫీ నిరంతర ప్రక్రియ అని.. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రుణమాఫీ సందేహాల కోసం గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సంప్రదించాలని రైతులకు సూచించారు.

## ప్రజా సంక్షేమ పథకాలపై ప్రచారం



నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర ద్వారా గంగ్వార్ ప్రధాన చౌరస్తాలో సోమవారం కళా ప్రదర్శన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమం, పథకాలైన గృహ జ్యోతి, 2 లక్షల రుణమాఫీ, మహాలక్ష్మి, ప్రజా సంక్షేమ పథకాలపై ఆటాపాటలతో విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగ్వార్ బలరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రత్నం, విట్టల్, కళయాత్ర స్థానికులు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో భర్తపై భార్య దాడి..

### అక్కడికక్కడే మృతి

నవతెలంగాణ-మునిపల్లి

కుటుంబ కలహాలతో భర్తపై భార్య దాడి చేయడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని మక్త క్యాసారం గ్రామంలో సోమవారం జరిగింది. మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని శంషాబాద్ వాస్తవ్యులైన గుఢ్ల సంపత్‌కు మక్త క్యాసారం గ్రామానికి చెందిన మంజులతో పన్నెండేండ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుండి వారి సంసారం సాఫీగా సాగినప్పటికీ గతేడాది నుంచి చిన్నపాటి కలహాలు మొదలయ్యాయి. దాంతో మంజుల తన పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటుంది. కాగా పదిరోజుల క్రితం సంపత్ తన అత్తగారింటికి వచ్చాడు. నేను అప్పటినుంచి రోజూ మద్యం తాగి గొడవపడేవాడు. ఈ క్రమంలో సోమవారం జరిగిన గొడవలో మంజుల తన భర్త తలపై కట్టెతో దాడి చేసి నెట్టివేయగా..అతడు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. ఘటనా స్థలాన్ని స్థానిక వలయాధికారి వెంకటేశం గౌడ్ సందర్శించారు. మృతుడి సోదరుడు గుఢ్ల యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ వివరించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని రుద్రారం శివారులో గల పట్లోళ్ల లక్ష్మారెడ్డికి చెందిన జీపిఆర్ వెంచర్‌లోని వాటర్ ప్లాంట్ షెడ్యూల్లో సోమవారం సాయంత్రం పలువురు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి రుద్రారం గ్రామం చెందిన ఆరుగురుతో పాటు కొండాపురానికి చెందిన మరొకరిని మొత్తం ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.62,440నగదు, మూడు కాళ్ళు, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్సై కుర్షిద్ అలీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మస్థైర్యం ముందు.. ఓడిన అంగవైకల్యం

- కడు పేదరికం.. ఆపై అంగవైకల్యం
- పట్టుదలతో ముందుకు సాగి..
- మోకాళ్లపై నడుస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి..
- ట్యూషన్ టీచర్‌గా మొదలై.. పాఠశాల నిర్వహణ వరకు ఎదిగి
- ఎన్నో ప్రశంసలు.. మరెన్నో అవార్డులు
- ఆదర్శంగా నిలుస్తున్న వెంకటయ్య

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టోరీ..



కడు పేదరకంలో పుట్టాడు. ఆపై పుట్టు అంగవైకల్యం. అయినా ఏమాత్రం కృంగిపోలేదు. సకలాంగుల కంటే తను ఏమాత్రం తక్కువ కాదని చిన్ననాడే గ్రహించాడు. కష్టాన్ని సైతం ఇష్టంగా చేసుకుని చదువుకున్నాడు. భూమిపైనే మోకాళ్లతో గెంటుకుంటూ బడికి వెళ్లి విద్యను అభ్యసించాడు. ట్యూషన్లు చెప్పగా వచ్చిన డబ్బుతో ఉన్నత విద్యను పూర్తి చేశాడు. అతడి కష్టాన్ని చూసి.. మాణిక్‌ప్రభు మందిరంలో కొంతస్థలాన్ని ఉచితంగా ఆయనకు కేటాయించి పాఠశాలను నిర్వహించాలని ప్రోత్సహించారు. అందివచ్చిన ఆ ప్రోత్సాహంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను నాటినుంచి అందిస్తున్నారు. విద్యాసేవలో ఇప్పటికే ఎన్నో ప్రశంసలు.. మరెన్నో అవార్డులు అందుకున్నారు. ఆయనే పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన వెంకటయ్య. నేడుఅంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టోరీ.

నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన వెంకటయ్య పేద కుటుంబంలో జన్మించాడు. పైగా పుట్టు అంగవైకల్యం. అయినప్పటికీ ఆయన ఆత్మస్థైర్యం ముందు అంగవైకల్యం ఓడిపోయింది. తన పనులు తానైనా చేసుకుంటాడో లేదో అని అనుకున్నా.. నేడు తన ఆధ్వర్యంలో ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తున్నాడు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తితో జహీరాబాద్ పట్టణానికి వచ్చి.. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పాఠశాలకు వెళ్లాడు. భూమిపై మోకాళ్ల సాయంతో గెంటుకుంటూ వెళ్లి విద్యను అభ్యసించాడు.జహీరాబాద్ బీసీ హాస్టల్‌లో ఉంటూ ఎస్ఎస్సి పాసైన తర్వాత ట్యూషన్లు చెప్పేవాడు. వచ్చిన ఆదాయంతో ఉన్నత చదువును పూర్తి చేశాడు. ఆపై చదివే కోరిక ఉన్నా.. చదివే స్తోమత లేకపోవడంతో ట్యూషన్లు చెప్పడం కొనసాగించాడు. వెంకటయ్యలో ఉన్న వినయ విధేయతలు, ప్రతిభను గమనించిన స్థానిక శ్రీ మాణిక్ ప్రభు వీధి ప్రముఖులు ప్రోత్సహించి పాఠశాల నిర్వహించాలని సలహా ఇచ్చారు. పాఠశాల కోసం మాణిక్ ప్రభు మందిరంలో కొంత భాగం విద్యార్థులకు వసతి కల్పించారు. 1984లో పెద్దల సహకారంతో 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన శ్రీ మాణిక్ ప్రభు పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ.. నేడు ప్రముఖ పాఠశాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆ



పాఠశాలలో ప్రస్తుతం సుమారుగా 500 మంది విద్యార్థులు ఉన్నారు. 30 మంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారు. అంతేకాకుండా పాఠశాలలో వికలాంగులకు ఉచిత విద్యను అందిస్తూ వెంకటయ్య అందరి మన్ననలు పొందుతున్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని తక్కువ ఫీజులతో పాఠశాలను నడుపుతున్నాడు. ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా యాక్టర్లుగా ఎదిగారు. తన వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నతమైన హోదాలో కొనసాగడం తనకు చాలా సంతృప్తినిస్తుందని వెంకటయ్య చెబుతున్నాడు. ఇటీవలే జరిగిన డీఎస్సీలో, పోలీస్ రిక్రూమెంట్‌లో తమ పాఠశాల విద్యార్థులు సెలెక్ట్ కావడం సంతోషాన్నిచ్చిందని చెప్పుకొచ్చారు. తమ పాఠశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వసతులను కల్పించాలనే సదుద్దేశంతో పాఠశాలకు మాణిక్ ప్రభు వీధి పెద్దలు అయిన స్వర్గీయ ఎంపల్లి వీరన్న.. పాఠశాలకు ఒక ఎకరా స్థలం విరాళం ఇచ్చారు. కానీ ఆర్థిక స్తోమత లేక పాఠశాల భవనం నిర్మాణం చేయలేకపోతున్నట్టు వెంకటయ్య తెలిపారు. అయితే పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం లేదా దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఎన్నో ప్రశంసా పత్రాలు..**

2024లో యూనివర్సిటీ అసోసియేషన్ ట్రస్మా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ద ఇయర్ అవార్డును వెంకటయ్య అందుకున్నారు. 2024లో జహీరాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, ఎంఈఓ బస్వరాజ్ చేతుల మీదగా అవార్డ్ అందుకున్నారు. 2023లో కృషి విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ వారితోఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. 2016లో జహీరాబాద్ మున్సిపల్ చైర్మెన్ ముత్యాల లావణ్య చందు చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు.2011లో జిల్లా స్థాయి అవార్డు, 2004లో జిల్లా స్థాయి అవార్డు, 2003లో రాష్ట్రస్థాయి విశిష్ట సేవ అవార్డును అప్పటి మంత్రి రోశయ్య చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. మాజీ మంత్రివర్యులు ఎండి ఫరీదుదిన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం కూడా తీసుకున్నారు. అలాగే భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష హరిద్వార్ ప్రశంసా పత్రం, రోటరీ క్లబ్, చత్రపతి యువజన సంఘం,ఆర్య సమాజ్,హిందీ ప్రచార సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ క్లబ్ వారిచే అభినందన ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## గీతం స్కాలర్ మంగపతికి డాక్టరేట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంగపతి నేరుకొండ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వివిధ రకాల మెట్రిక్ స్పేస్‌లలో అప్లికేషన్ లతో స్థిర పాయింట్ సొల్యూషన్స్ పై ఒక అధ్యయనం' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకోటేశ్వరరావు సోమవారం వెల్లడించారు. మంగపతి పరిశోధన గణిత విశ్లేషణ, కంప్యూటర్ సైన్స్, అనువర్తిత గణితంలో గణనీయమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్న స్థిర-పాయింట్ సిద్ధాంతం యొక్క కీలకమైన రంగాన్ని పరిశీలించిందన్నారు. ఆయన విస్తృత శోధన స్థిర-పాయింట్ పరిష్కాలను నిర్ణయించడానికి వినూత్న పద్ధతులను పరిచయం చేసిందని, విభిన్న మెట్రిక్ ప్రదేశాలలో వాటి వినియోగాన్ని అన్వేషించిందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం, స్థిర-పాయింట్ సొల్యూషన్స్‌పై అవగాహన పెంచడమే కాకుండా వాస్తవ-ప్రపంచ సమస్యలకు వర్తించే ఆచరణాత్మక అంతర్దృష్టులను కూడా అందిస్తుందోన్నారు. ఇది సమగ్ర సమీకరణాలు, హోమోటోపీ సమస్యలతో సహా స్థిర-పాయింట్ సిద్ధాంతం అనువర్తనాలను పరిష్కరించడానికి ఒక నూతన విధానాన్ని అందిస్తుందన్నారు. సవివరణాత్మక ఉదాహరణ ద్వారా మంగపతి తన కొత్త పద్ధతుల యొక్క ప్రామాణికత, ఉపయోగాన్ని చూపడంతో పాటు స్థిర-పాయింట్ పరిష్కారాల సంక్లిష్టత, వినియోగానికి గణనీయంగా తోడ్పడినట్టు వివరించా రు. మంగపతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోతహర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు కల్లుగీత కార్మిక సంఘం వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

గౌడు కులస్తులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక సంస్థల రిజర్వేషన్ పై బీసీ డెడికేటెడ్ కమిషన్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వర్లు సంగారెడ్డి జిల్లాకు వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో 140 సొసైటీలలో 2020 మంది సభ్యులు ఉన్నారన్నారు. 1020 టీఎఫ్‌టి సభ్యులు, కల్లుగీత వృత్తి మీద ఆధారపడి జీవిస్తు న్నారన్నారు. సుమారు లక్షకు పైగా గౌడ ఓటర్లు కలిగి ఉన్నారన్నారు.వీరికి రాజకీయంగా రిజర్వేషన్లలో ప్రజా ప్రతినిధులు కావడానికి తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. కాబట్టి, రాబోయే స్థానిక ఎన్నికలలో జనాభా ప్రాతిప దికన గౌడ కులస్తులందరికీ రాజకీయ రిజర్వేషన్లు కల్పిం చాలని.. బిసి కులగనాన చేపట్టి స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు పెంచాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వం నుంచి తమ వృతిదారులకు వచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూర్ మండల విద్యాధికారి ఉద్యోగ విరమణ



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్టారెడ్డి ఉద్యోగ విరమణ సభను సోమవారం నిర్వహించారు. కాగా ఈ పాఠశాలలో గత 9ఏండ్లుగా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది పాఠశాలకు అనేక సేవలు ఆయన అందించారు. అనంతరం కృష్టారెడ్డి మాట్లాడుతూ.. 1994 లో ఎస్జిటి గణిత ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరి అంచలంచెలుగా ఎదుగుతూ 2009లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్కుల్ (కౌడిపల్లి మండలం) లో పీజీ హెచ్ఎం గా పదోన్నతి పొందానని తెలిపారు. ఉద్యోగం చివరగా చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ 2024 సెప్టెంబర్ నెలలో మండల విద్యాధికారిగా నియమితులయ్యారు. నూతన మండల మొదటి మండల విద్యాధికారిగా పనిచేసి పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, పుల్కల్ మండల్ ఎంఈఓ శంకర్, పిఆర్‌టియు నాయకులు, టీపీటీఎఫ్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, గోపికృష్ణ ,మాజీ సిడిసి చైర్మన్ సుభాష్ రెడ్డి, పుల్కల్ మండల ఎంపీపీ చైతన్యరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ వీరమని మొగులయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.

## 'రూం టు రీడ్' గ్రంథాలయ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని బిలాల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో రూం టు రీడ్ సంస్థ గ్రంథాలయ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఒకటో తరగతి పిల్లల పైన ఎక్కువ దృష్టి పెట్టాలని.. దాంతో పాటుగా లైబ్రరీ పుస్తకాలను కూడా వాడాలని చెప్పారు. గ్రంథాలయం ప్రాముఖ్యత మరియు వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతిరోజు పిల్లలు టైం టేబుల్ ప్రకారం గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పేరెంట్స్ క్యాలెండర్‌ను తహసీల్దార్ శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్వేత, హెచ్ఎం సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్, నిర్మల, సింహాచలం, వినోద, ఆసిఫా బేగం, సుల్తానా బేగం, సునీ త విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు పారితోషికం ఇస్తేనే లెప్రసి సర్వే..





నవతెలంగాణ-జహీరాబాద్

అదనపు పారితోషికం ఇచ్చేంతవరకు ఆశా వర్కర్లతో లెప్రసీ సర్వే నిర్వహించొద్దని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. ఈ మేరకు సోమవారం క్లస్టర్ ఆఫీసర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మహిపాల్ మాట్లాడు తూ.. పారితోషాలు చెల్లించకుండా ఆశా వర్కర్స్‌తో అదనపు పనులు చేయించడం సరికాదన్నారు. గతేడాదికి సంబంధించిన పారితోషికాలు తక్షణమే ఇవ్వాలన్నారు. సర్వేకు సంబంధించిన డబ్బులు వచ్చే వరకు సర్వే చేసేది లేదన్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ కార్యదర్శి శశిరేఖ ఉపాధ్యక్షులు నందమ్మ తదితరులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్ :** సిర్గాపూర్ పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపటి.. మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ఈనెల 2 నుంచి లెప్రసీ సర్వే చేయాలని జిల్లా అధికారులకు చెబుతున్నారని.. ట్రెనింగులు కూడా ప్రారంభించా రన్నారు. పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు సర్వేలు చేయబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ అధ్యక్షురాలు భారతి, అంబిక, సాయవ్వ, నాగమణి, లక్ష్మీ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## వినతుల స్వీకరిస్తున్న అధికారులు



**నవతెలంగాణ-మెదక్**

ప్రజల సమస్యలు పరిష్కరించాలని మెదక్ జిల్లా డీఆర్ఓ భుజంగరావు తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా నుంచి వచ్చిన కలెక్టరేట్ కార్యాలయంలో వినతుల దరఖాస్తులను డీఆర్ఓ భుజంగరావు స్వీకరించారు. జడ్పీసీఈఓ ఎల్లయ్యతో కలిసి ప్రజల నుంచి పించన్ -04, ధరణి-37, ఇందిరమ్మ ఇండ్లు,-02ఇతర సమస్యలు-29 మొత్తం -72 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు పరిష్కారం కాని అంశాన్ని క్షుణ్ణంగా వివరించి ప్రజావాణి పై ప్రజలకు నమ్మకం ఏర్పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవేసేందుకు కృషి చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో , ఇతర జిల్లా అధికారులు, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సమావేశంను విజయవంతం చేయండి

- ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్



**నవతెలంగాణ-కౌడిపల్లి**

రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా గౌడ సంఘం సర్వ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న మధ్యాహ్నం 12 గంటలకు కౌడిపల్లి మండల కేంద్రంలో గల రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఆలయం వద్ద సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంకు గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలుకట్టే విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. సంఘం బలోపేతం తదితర అంశాలపై సమావేశం జరుగుతుందని మెదక్ జిల్లాలోని గౌడ సంఘం మిత్రులు, పెద్దలు జిల్లా కమిటీ సభ్యులు అందరూ హాజరై పెద్ద ఎత్తున సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి



**నవతెలంగాణ-నార్సింగి**

మండలంలోని శేరిపల్లి మాజీ ఎంపీటీసీ తాళ్ళ రామస్వామి గౌడ్ (70) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. 2004 లో చిన్న శంకరం పేట ఉమ్మడి మండలంలో శేరిపల్లి, మిర్జాపల్లి గ్రామాలకు ఎంపీటీసీగా ఆయన సేవలను అందించి అభివృద్ధి, పరిపాలనలో తనదైన ముద్ర వేశారు. గత నెల రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్వగృహంలో అస్వస్థతకు గురై సోమవారం తుది శ్వాశ వదిలారు. ఆయన మృతి తీరని లోటని, ఆయన్ సేవలు మరువ లేనివని, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ సంతాపం తెలిపారు.

## సీఎం కలిసిన గ్రంథాలయ చైర్మెన్ సుహాసిని రెడ్డి



**నవతెలంగాణ- కౌడిపల్లి**

సీఎం రేవంత్ రెడ్డిని మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ చిలుముల సుహాసిని రెడ్డి శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కోకో కల కంపెనీ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నర్సాపూర్ ఇంచార్జ్ రెడ్డి, చిలప్ చెడు మాజీ జెడ్పీటీసీ చిలుముల శేష సాయి రెడ్డి, మెదక్ జిల్లా యూత్ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

## 4వ విడత రుణమాఫీ నిధులు విడుదల

- తూప్రాన్ వ్యవసాయాధికారి గంగమల్లు



**నవతెలంగాణ-మెదక్ .డెస్క్**

తూప్రాన్ మండలానికి సంబంధించిన 4వ విడత రుణమాఫీ నిధులు రూ.3,23 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని మండల వ్యవసాయాధికారి గంగమల్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధించిన మొత్తం 382 మంది రైతులకుగాను రూ.3 కోట్ల 23 లక్షల 47 వేల 908ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. రుణమాఫీ పొందిన లబ్ధిదారులు తమకి సంబంధించిన బ్యాంకులలో సంప్రదించాలని సూచించారు.

## పేరెంట్స్ సమావేశానికి తప్పకుండా హాజరు కావాలి

- కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు



**నవతెలంగాణ- వెల్దుర్తి**

మండల కేంద్రంలో రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఈనెల 4న ఉదయం 11 గంటలకు కళాశాల ఆవరణంలో సమావేశ ఏర్పాటు చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలోనే జరగనున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యారిని విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల స్థితి గతులను తల్లిదండ్రుల ద్వారా తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



**నవతెలంగాణ-నర్సాపూర్**

ఆటో ఫైనాన్స్ కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఎఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన పెద్దకోళ్ల సంజీవ్ (32) గత ఎనిమిది నెలల క్రితం ఒక ఫైనాన్స్ లో ఆటో కొనుగోలు దానిని నడపగా వచ్చిన డబ్బులతో తన కుటుంబాన్ని పోషించుకుంటుండగా ఆర్థిక భారం ఎక్కువై, ఆటో ఫైనాన్స్ బాకీ డబ్బులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురైన పెద్దకోళ్ల సంజీవ్ ఆదివారం సాయంత్రం ఇంట్లోని ప్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని బంధువులు తెలిపారు. భార్య పెద్దకోళ్ల శ్రీకన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## అప్పులు తీర్చలేక ఆత్మహత్య

**నవతెలంగాణ-నర్సాపూర్**

కొత్తగా కట్టుకున్న ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చలేక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పోతులబోగూడ గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఎఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మంద నాగులు (32) గత ఏడాది గ్రామంలో కొత్త ఇంటిని నిర్మించుకోవడాని అప్పులు చేయగా అవి తీర్చలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతూ జీవితంపై విరక్తి చెంది అతని పొలానికి దగ్గరలో ఉన్న అడవిలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని భార్య మంద పుష్ప పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## కొలతల్లో తేడా రావద్దు

తూనికల కొలతల శాఖ అధికారి సుధాకర్

**నవతెలంగాణ-మెదక్**

తూనికల కొలతల్లో మెదక్ జిల్లాలో ఎక్కడ వ్యాపారులు మోసాలకు పాల్పడవద్దు అని మెదక్ జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి సుధాకర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 122 కేసులు నమోదు చేశామని తెలిపారు. రూ.8 లక్షలకు పైగా ప్రభుత్వానికి ఆదాయం సరూపంలో సమకూరిందని తెలిపారు.

## ముఖ్యమంత్రినీ సన్మానించిన రాష్ట్ర నాయకులు



**నవతెలంగాణ-మనోహరాబాద్**

సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ జిల్లాకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి శాలువాతో సన్మానించారు. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కోకోకోలా కంపెనీ ప్రారంభోత్సవానికి సీఎం సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లకల్ వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హెలిప్యాడ్ వద్దకు వచ్చిన రేవంత్ రెడ్డిని సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావేరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండి..కాంట ఎక్కి



**నవతెలంగాణ -దౌల్తాబాద్**

గ్రామాలలో రోజురోజుకు పశు సంపద తగ్గడంతో పాటు, ఎడ్ల బండ్లు సైతం మూలకు పడుతున్నాయి. రైతులు వ్యవసాయ పనులకు, దున్నుకాలకు ట్రాక్టర్‌లనే వాడుతున్నారు. కాగా సోమవారం దౌల్తాబాద్ మండల పరిదిలోని అహ్మమద్ నగర్ పత్తి మిల్లు వద్ద కనిపించిన ఓ దృశ్యం అందరిని ఆశ్చర్యపరిచింది. శౌరీపూర్ గ్రామానికి చెందిన నక్క బిక్షపతి అనే రైతు తన చేనులో పండించిన పత్తి విక్రాయించడానికి ఎడ్ల బండిపై తీసుకు వచ్చి, ధర్మ కాంటపై తూకం వేయడానికి తీసుకురావడంతో అక్కడ ఉన్న రైతులందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామాలలో పశుసంపద ఉన్న రోజులను గుర్తు చేసుకొని ఆనాటి గుర్తులను అక్కడి రైతులు చర్చించుకోవడం కనిపించింది.

# అడవికి నిప్పు...పర్యావరణానికి ముప్పు

- అవగాహన కల్పించిన ఫారెస్ట్ అధికారులు
- తూప్రాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్





**నవతెలంగాణ-మెదక్ డెస్క్**

తూప్రాన్ డివిజన్ పరిధిలోని మాసాయిపేట మండలం పోతాన్ పల్లి గ్రామంలో అడవికి నిప్పు పెట్టరాదని తూప్రాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెదక్ జిల్లాలో ఎక్కువగా ఆకురాల్చే అడవులు ఉన్నాయన్నారు. అందువలన అడవుల్లో చెట్లు ఆకులు రాల్చిన తర్వాత అవి పూర్తిగా ఎండిన తర్వాత కొంతమంది అగ్గిపుల్ల మండించి ఆకులపై వేస్తే అది వెంటనే అంటుకొని అటవీ ప్రాంతం పూర్తిగా వ్యాపించి కాలిపోతుందన్నారు. అటవీ ప్రాంతం అగ్గిమంటలకు గురైతే కొన్ని చిన్న చిన్న జీవరాసులకు ప్రాణాంతకంగా మారుతుందన్నారు. అడవులలో పంటలు వ్యాపించడంతో అటవీ జంతువులు హరీమంటు గోసపడతాయన్నారు. అభయారణ్యంలో, నేల బొరియాల్లో జీవించే పాములు, బల్లులు, తేళ్ల,ఎలుకలు వంటి జీవరాసులు చనిపోతాయ న్నారు.ఇంకా చాలా రకాల జంతు జీవజాలం జీవనం కనుమరుగైపోతుందన్నారు. ప్రస్తుత సమాజంలో వాటర్ బాటిల్ కొన్నట్లుగానే,ఆక్సిజన్ బాటిల్ కొనాల్సి వస్తుందని మానవ మనుగడకు ఆక్సిజన్ ఎంతో అవసరమన్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు అడవులపై అవగాహన కల్పిస్తూ అడవుల వలన ఉపయోగాలు జీవరాశుల మనుగడ,అడవుల ఆధారంగా వర్షాల ప్రభావం,నీటి లభ్యత, హరితహారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. అడవులను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఓం ప్రకాష్, బీట్ ఆఫీసర్లు చిరంజీవి, మౌనిక,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, చంద్రశేఖర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు కిరణ్ కుమార్, కలీముద్దీన్,అటవీ అధికారులు రవికుమా ర్,మమత, స్నేహలత,ఖైరున్నిస,మానస, పోతాన్ పల్లి మాజీ సర్పంచ్ కారింగుల సంతోష సిద్దిరెడ్డి, అడవి చైర్మన్ కారింగుల అంజిరెడ్డి,సొసైటీ డైరెక్టర్ గూళ్ళ సిద్ది రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజంలో పవిత్రమైనది

- మెదక్ డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్..



**నవతెలంగాణ-కౌడిపల్లి**

ఉపాధ్యాయ వృత్తి సమాజంలో పవిత్రమైందని మెదక్ డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట ఎల్ఎఫ్ఎం ప్రధానోపాధ్యాయుడు బీస ప్రసాద్‌రావు ఉద్యోగ విరమణ కార్యక్రమం రాయిలపూర్ నర్సింగారావు ఫంక్షన్ హాల్‌లో జరగగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ పశు తత్వమున్న పిల్లల్ని మనిషిగా మార్చగలుగుతమని, ఉపాధ్యాయులందరూ మంచి మనసుతో పిల్లల్ని మంచిగా తయారు చేయాలి అన్నారు. చాలామంది పిల్లల్ని మంచి వైపు మళ్ళించినటువంటి వ్యక్తులు ఉపాధ్యాయులన్నారు. ప్రసాద్ రావు సామాన్యుడు వ్యక్తిత్వ భావి తక్కువగా మాట్లాడే వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎంఈఓ బాలరాజ్, చిలప్ చెడ్ ఎంఈఓ విఠల్, శివంపేట్ ఎంఈఓ బుచ్య నాయక్, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ నాజియా సుల్తానా, మెదక్ జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది, పీఆర్టీయూ, టీఎస్ యూటీఎఫ్, టాపస్, ఎస్టీఎఫ్, ఉపాధ్యాయ జిల్లా సభ్యులు, మండల సభ్యులు,కౌడిపల్లి, చిలప్ చెడ్,నర్సాపూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్



**నవతెలంగాణ-మెదక్**

స్వార్థం పెరుగుతున్న నేటి రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశానికి వెళ్లి తిరిగి వస్తున్న ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడిన దృశ్యం చూసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రెడ్డి. మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌లు తిరిగి మెదక్‌కు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వెంటనే గాయపడిన వానిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. దీంతో స్థానికంగా చిన్న శంకరంపేటతో పాటు మెదక్ లో సైతం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత స్థానంలో ఉన్న అధికారులే హాస్పిటల్ తరలించడం చూసిన ప్రజలంతా అభినందిస్తున్నారు. ఆదర్శంగా తీసుకొని సహాయల ముందు ఉంటామని యువకులు ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు తిరుగు ప్రయాణమయ్యారు. ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకుఆదేశాలు జారీ చేశారు. జిల్లా పాలనా ధికా రులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు.

## మహిళల అభివృద్ధి కోసం అవగాహన



- సఖి కేంద్రం కేస్ వర్కర్‌లు కళావతి లక్ష్మి

**నవతెలంగాణ-హవేలీఘనపూర్**

గ్రామాలలో మహిళల ఆర్థిక అభివృద్ధి, మహిళల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని సఖి కేంద్రం కేస్ వర్కర్‌లు కళావతి, లక్ష్మిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీలో అంతర్జాతీయంగా మహిళలపై హింస నిర్మూలన దినోత్సవంతలో భాగంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, సఖికేంద్రం సపోర్ట్ ఆర్గనైజేషన్, స్వార్డ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై దినోత్సవంలో భాగంగా 16 రోజుల కార్యాచరణ భాగంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న హింసకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడం, హెల్ప్ లైన్ నెంబర్ లు 181,1098, 100, 112 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార మెడికల్ వర్కర్ లక్ష్మి, సీసీ నర్సింలు, అంగన్వాడి టీచర్లు సరోజ, రాణి, పద్మ సునీత, సులోచన, వివోఏలు నాగరాణి, బ్రహ్మం, గ్రామ మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం



**నవతెలంగాణ-వెల్దుర్తి**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీల్లో తెలుగు మీడియం విభాగంలో మొదటి బహుమతికి అక్షయ, రెండో బహుమతి కె హరిత , మూడో బహుమతి వైష్ణవి, ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి బహుమతి చంద్రవర్ధన్ గౌడ్, రెండో బహుమతి శ్రీ చరణ్ గెలుపొందడం జరిగిందని మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు. ఈ బహుమతులను తాసిల్దార్ కృష్ణ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆయా పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఎంఈఓ యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ బండ పోసానిపల్లి ప్రధాన ఉపాధ్యాయుడు సిద్ధ రామ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, మంగళపర్తి ఉపాధ్యాయులు రాములు, వెల్దుర్తి హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని విద్యార్థులకు గాయాలు



**నవతెలంగాణ-పాపన్నపేట**

బస్సు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ సంగన్న, స్థానికులు కథనం మేరకు నార్సింగి గ్రామానికి చెందిన అఖిల, విజయ అనే ఇద్దరు విద్యార్థులు సోమవారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరారు. గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద బస్సు ఎక్కేందుకు వేచి ఉండగా బొడ్మట్ పల్లి నుంచి మెదక్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరిని ఢీ కొట్టింది. దీంతో అఖిలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. విజయకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వెంటనే 108లో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన బస్సును ఠాణాకు తరలించారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగిందని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## దళిత జన సమితి మండల ఇన్చార్జిగా దేవులపల్లి రాజు



**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన దేవులపల్లి రాజుని దళిత జన సమితి మండల ఇన్చార్జి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో దళిత జన సమితి సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి మాట్లాడారు. రాష్ట్రంలో దళితులు వెనుకబడి ఉన్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం ఫలాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంగాధర్, బీసీ సంఘ నాయకులు ఎదునూరి సంపత్, డీజేకే రాష్ట్ర ఇంచార్జి బొజ్జ రమేష్ పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటపోటీలు



**నవతెలంగాణ-కౌడిపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయిలపూర్‌లో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, మానిసకంగా దృఢంగా ఉంటారని, గెలుపు ఓటములు సహజమనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత, జగదీశ్వర్, కవిత, అనిల్ ప్రసాద్ రెడ్డి, లక్ష్మి, కృష్ణవేణి, దీపిక, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, పీఈటీ కృష్ణగౌడ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇథానాల్ పరిశ్రమను ప్రభుత్వం రద్దు చేయాలి



- గుగ్గీల్ల పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల డిమాండ్

**నవతెలంగాణ-బెజ్జంకి** : దిలావర్‌పూర్ గ్రామంలోని ఇథానాల్ పరిశ్రమను రద్దు చేసిన ప్రభుత్వం గుగ్గీల్ల శివారులో నిర్మిస్తున్న ఇథానాల్ పరిశ్రమను బేషరతుగా రద్దు చేయాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పలువురు గ్రామస్తులు ఇథానాల్ పరిశ్రమను రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి పరిశ్రమ రద్దుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు



**నవతెలంగాణ-రాయపోల్**

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించారని తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షులు వి.సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ పరీక్షలు, క్విజ్ పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకి తీయడానికి తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభా పరీక్షలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారన్నారు. మండల స్థాయి ఇంగ్లీష్ మీడియంలో ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ జె.వైష్ణవి, ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట బి.రణదీప్ గౌడ్, తృతీయ స్థానం కేజీబీవీ రాయపోల్ వి.లిఖిత. తెలుగు మీడియంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి కె.దీక్ష, ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట కె.మేనక, తృతీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి ఎం.సౌందర్య విద్యార్థులు గెలుపొందారు. అలాగే క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంసాగర్, ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట, తృతీయ స్థానం కేజీబీవీ రాయపోల్ పాఠశాలలు నిలిచాయి. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, తెలంగాణ గణిత ఫోరం మండల అధ్యక్షులు జి. తులసీదాస్, ప్రధాన కార్యదర్శి బి. రజిని, కోశాధికారి డి. శ్రీరాములు, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ములుగుకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**నవతెలంగాణ-మిరుదొడ్డి** : ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజెస్ పరిశ్రమకు చెందిన అవిన్యా ఫ్యాక్టరీని ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేచిన సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలకడానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి,దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, అక్బర్ పేట మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ గౌడ్,మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు మిద్దెల రాజేశం, తదితరులున్నారు.

## గణిత ప్రతిభా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**నవతెలంగాణ-కోహెడ**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి గణిత ప్రతిభా పోటీలను ఎంఈవో పద్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అలాగే ప్రథమ స్థానంలో శనిగరం పాఠశాల విద్యార్థి మనిసృజన్, ద్వితీయ స్థానంలో టి.లతిక, తృతీయ స్థానంలో రక్షిత గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ.మహమూద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, మండల అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఆర్థిక కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఐలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజు, ఖరీమోద్దీన్, చంద్రశేఖర్, గీత, మౌనిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనాలి



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొంటే వారి నైపుణ్యత బయటికి వస్తుందని మద్దూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర శర్మ అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్, జయంతిని పురస్కరించుకొని మండల స్థాయిలో గణిత పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలో మద్దూరు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ మద్దూరు పాఠశాలకు చెందిన తస్మియా, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ లద్నూరు పాఠశాలకు చెందిన ఎం దివ్య, తృతీయ బహుమతి కేజీబీవీ పాఠశాలకు చెందిన కావ్యలు నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అర్జిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎంతో నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారని అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో భూ సంబందిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 74 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలం లోని జాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదుగురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనకు ఆకర్షితులై జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు జాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పోలిరెడ్డి ఇస్తారి ముదిరాజ్, పోలిరెడ్డి విజయ్ ముదిరాజ్, పోలిరెడ్డి రాజేందర్ ముదిరాజ్, కనకుంట్ల వెంకటేష్ ముదిరాజ్, కణకుంట్ల అభిషేక్ ముదిరాజ్‌లు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బందరం సాగర్ గౌడ్, వార్డ్ సభ్యులు వెంకటేష్ యాదవ్, లింగాల లత సాగర్, నాయకులు యాదగిరి, రమేష్ తదతరులు పాల్గొన్నారు .

## డీఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-సిద్ధిపేట

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అనే 5 డైమండ్‌లు ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా అందిచాలని రీలే నిరాహార దీక్ష ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజు రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించిన నాడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర నాయకురాలు బిట్ల జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు, జిల్లా నాయకులు ప్రసన్న, ఎల్లాన్న, సతీష్, అంజిబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం 'ప్రభుత్వ పాఠశాల'



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో ప్రజా విజయోత్స వాల సందర్భంగా మండ ల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలల్లో ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు రాజమోహన్ గౌడ్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయ బృందం జి .తిరుపతిరెడ్డి, వెంకటరమణ , శ్రీనివాస్, రవీందర్ రెడ్డి ,దుర్గయ్య, శ్రీదేవి, వజ్రమ్మ, రాజకుమార్, సాగర్, జ్యోత్స్న తదితరులు అభినందించారు. ఇది స్ఫూర్తితో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## జాతీయ స్థాయికి 'గట్ల మల్యాల' విద్యార్థి



నవతెలంగాణ-నంగునూరు

68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.రోహిత్ నాయక్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేశ్ తెలిపారు. నవంబర్ 16 నుంచి 18 వరకు నిర్మల్‌లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 17 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. రోహిత్ నాయక్ ను పాఠశాల ఉపాధ్యాయులు, ఆప్ కమిటీ చైర్మెన్, గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థికి శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రాజ్ కుమార్‌ను ప్రసంశించారు.

## తుఫాను ప్రభావంతో వర్షం

నవతెలంగాణ-నంగునూరు


తుఫాను ప్రభావంతో సోమవారం ఉదయం నుంచే వాతావరణం ఒక్కసారిగా చల్లబడి మధ్యాహ్నం తర్వాత వర్షం పడగానే రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం అక్కడక్కడా చినుకులు పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యంపై కప్పులు కప్పేందుకు రైతులు ఉరుకులు పరుగులు తీశారు. అదే విధంగా రోడ్ల మీద ఆరబెట్టినా ధాన్యం కాపాడుకోవడానికి సైతం తిప్పలు పడ్డారు. కోతకు వచ్చిన వరిపంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. బియ్యం కోసం సన్న వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రోడ్లపై ఆరబెట్టారు. ఆ ధాన్యానికి చాలా నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావంతో వాతావరణ పూర్తిగా చల్లబడింది. రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కొండపాక

కొండపాక లోని కేజీబీవీ పాఠశాలలో గెస్ట్ టీచర్ జీవశాస్త్ర బోధనకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమి తెలిపారు. బీఈడీ బయోసైన్స్ మెథడ్ అర్హత కలిగిన ఆసక్తి కలవారు మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వేతనం రూ.18వేలు అందిస్తారని ఈ విద్యా సంవత్సరం వరకు మాత్రమే పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని మెరిట్, డెమో ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## 4న సాంస్కృతిక సారథి చైర్మెన్ వెన్నెలకు సన్మానం



నవతెలంగాణ-సిద్ధిపేట

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మెన్‌గా గద్దర్ బిడ్డ వెన్నెల ఎన్నికైనందున ఉద్యమ నిరుద్యోగ కళాకారులందరూ కలిసి ఈ నెల 4న రవీంద్ర భారతిలో సన్మానిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ జిల్లా కళాకారులందరూ వెన్నెలక్క సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా ప్రసాద్, బండకాడ గణేష్, భుజంగం, కుంచం శ్రీనివాస్, ఇనుప సురేష్, సుంచు బిక్షపతి, కందికట్ల రాజు, బెజుగామ నర్సింలు, వెంకటయ్య, ఐరేని రేణుక తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ క్రీడాకారులకు ఈత కోసం వెతలే..!



- లాభాల కోసమా.. క్రీడాకారుల అభివృద్ధి కోసమా..
- పోటీలకు ఇతర ప్రాంతాలను ఆశ్రయించాల్సిందే..

నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట జిల్లాలో ఉన్న క్రీడాకారులకు అన్ని రకాలు క్రీడా సదుపాయాలను, సౌకర్యాలను సమకూర్చటానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన అన్ని రకాల క్రీడల శిక్షణ కోసం కోర్టులను, స్టేడియం నిర్మించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్‌ని రూ.కోట్లను వెచ్చించి నిర్మాణం చేపట్టారు. కానీ ఈ స్విమ్మింగ్ పూల్ వేసవిలో మాత్రమే వినియోగంలోకి వచ్చి, ఇతర కాలాల్లో స్విమ్మింగ్ క్రీడాకారులకు అందుబాటులు లేకపోవడంతో క్రీడాకారులు శిక్షణ తీసుకోలేకపోతున్నారు. ప్రతి ఏడాది ఈ ప్రాంతంలో నిర్వహించాల్సిన ఎస్‌జీఎఫ్, సీఎం కప్పు క్రీడలకు స్విమ్మింగ్ పూల్ అందుబాటులో లేక ఇతర జిల్లాల్లో పోటీదారుల ఎంపికలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏడాది మొత్తం స్విమ్మింగ్ పూల్ తెరిచి ఉంచాలని స్విమ్మింగ్ క్రీడాకారులు కోరుకుంటున్నారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో..**

అన్ని రకాల క్రీడాకు ప్రాంగణాలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో డిగ్రీ కళాశాల పక్కన క్రీడా కోర్టులను మాజీ మంత్రి హరీశ్‌రావు ఏర్పాటు చేశారు. క్రికెట్ స్టేడియం, బాస్కెట్ బాల్, ఫుట్బాల్, షటిల్, సైక్లింగ్, స్విమ్మింగ్ పూల్, వాలీబాల్, తదితర క్రీడ కోర్టులను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.కోట్ల వ్యయంతో స్విమ్మింగ్ పూల్‌ను నిర్మించారు. జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించుకోవడానికి వీలుగా స్విమ్మింగ్ పూల్‌లో నిర్మించారు. పూల్ ప్రారంభంలో జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలు ఇక్కడే నిర్వహించారు. బట్టలు మార్చుకోవడానికి రూములు, స్నానపు గదులు, నీటిని శుభ్రపరచడానికి యంత్రాలు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

**వేసవిలో మాత్రమే ..**

స్విమ్మింగ్ క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఈత కొట్టడానికి శిక్షణ కేంద్రం అవసరం. సిద్దిపేటలో ఉన్న స్విమ్మింగ్ పూల్ కేవలం వేసవి సెలవుల్లో మాత్రమే తెరిచి ఉంటుంది. అప్పుడు మాత్రమే ఈతను నేర్చుకునే క్రీడాకారులతో, చిన్నారులు, పెద్దలు, మహిళలతో స్విమ్మింగ్ పూల్ జన సందోహంగా మారుతుంది. ఆ మూడు, నాలుగు నెలల కోసం క్రీడా శాఖ అధికారులు కాంట్రాక్టర్‌కు అప్పగించి, అధికారులు నిర్ణయించిన రేట్లకు స్విమ్మింగ్ పూల్‌ను ప్రజలకు అందుబాటులో తెస్తున్నారు. జూలైలో పాఠశాలలు ప్రారంభం కాగానే, వర్షాలు కురుస్తున్న సమయంలో స్విమ్మింగ్ పూల్‌ను మూసేస్తున్నారు. మళ్లీ వేసవికాలం వచ్చేంత వరకు తెరవడం లేదు. దీంతో స్విమ్మింగ్ క్రీడపై ఆసక్తి ఉన్న క్రీడాకారులకు స్విమ్మింగ్ పై శిక్షణ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోతుంది.

**స్విమ్మింగ్ పూల్ ఉన్న ఎంపికలు ఇతర జిల్లాలోనే...**

రూ.కోట్లతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ఉన్నప్పటికీ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న స్కూల్ గేమ్ ఫెడరేషన్ స్విమ్మింగ్ పోటీలు సిద్దిపేటలో కాకుండా సంగారెడ్డిలో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సీఎం కప్పు క్రీడలు కూడా హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయి ఎంపికలు ఇతరుల జిల్లాలో నిర్వహించడంతో, ఎంపికల ముందు శిక్షణ తీసుకునే అవకాశం లేకపోవడంతో ఎంపికల్లో జిల్లా క్రీడాకారులు వెనుకబడి పోతున్నారు. ఏడాది మొత్తం స్విమ్మింగ్ పూల్‌ను తెరిచి ఉంచాలని, లాభాల కోసం కాకుండా క్రీడను అభివృద్ధి చేయడానికి, అధికారులు, సిమ్మింగ్ అసోసియేషన్ వారు చర్యలు చేపట్టాలని క్రీడాకారులు కోరుతున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో విద్యకు సముచిత స్థానం

- 2కే రన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- ప్రభుత్వ పథకాలపై అలోచన చేయాలని సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

గత పదేళ్ల రాష్ట్రాన్ని పరిపాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను, విద్యార్థుల సమస్యలను విస్మరించిదని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యకు సముచిత స్థానం కల్పించి సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తోందని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది సమయమవుతున్న దృష్ట్యా ప్రజా పాలన విజయోత్సవాల్లో ఏర్పాటు చేసిన 2 కే రన్ పోటీలను సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థినిలకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచిదన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థులు ఆలోచన చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు మచ్చ కుమార్, పులి సంతోష్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, నాయకులు శానగొండ శరత్,జెల్లా ప్రభాకర్, భైరీ సంతోష్, రాసూరి మల్లికార్జున్, సాధిక్, ఇస్కిల్ల ఐలయ్య, ఎంఈఓ మాలతి, ఆదర్శ విద్యాలయ బోధన సిబ్బంది హజరయ్యారు.

**-2కే రన్ పోటీలకు 37 మంది అర్హత..**

ఆదర్శ విద్యాలయంలో సుమారు 37 మంది విద్యార్థులు 2కే రన్ పోటీలకు అర్హత సాధించారని పీడీ బయ్యారపు కనుకారెడ్డి తెలిపారు. 2కే పోటీల్లో గణేశ్, సాత్విక్, సాయి శంకర్, నవ్య, లాస్య శ్రీ, అక్షయ, కావ్య, వర్షిణీ, హర్షిత ఉన్నత ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్టు పీడీ కనుకారెడ్డి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బోధన సిబ్బంది అభినందించినట్టు పీడీ తెలిపారు.

## నిర్వీర్యం దిశగా గురుకులాలు

- అధ్వానంగా తయారైన గురుకుల హాస్టల్లు
- హాస్టళ్ బాట పట్టిన బీఆర్ఎస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలోని ఎంజేపీ, మైనారిటీ, కేజీబీవీ, హాస్టళ్లను సందర్శించిన మాజీ కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, జింకాల పర్వతాలు, జంగిడి కమలాకర్. సోమవారం గజ్వేల్ మున్సిపాలిటీలోని పలు గురుకుల హాస్టల్ వారు పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతోవారు మాట్లాడుతూ విద్యార్థులకు వసతులు లేవని, భోజనం ఉడకడం లేదని, స్నానానికి నీళ్ల సరిపోవడంలేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం అవుతున్న విద్యావ్యవస్థను గాలికి వదిలేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు బెడ్ షీట్లు, యూనిఫామ్స్, షూస్, కానీసం కాస్మెటిక్ చార్జీలను అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 1000 పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రులు పాలవగా, 45 మంది విద్యార్థులు మరణించడం బాధాకరమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తల్లి తండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల లో పరిస్థితులు దిగజారాయని అన్నారు. కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఎవరెస్టు స్థాయికి పెంచితే.. రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎలుకలు విద్యార్థులను కరిచే స్థాయికి రేవంత్ ప్రభుత్వం తీసుకుపోయిందని అన్నారు. గురుకులాలను నడపడం భాధ్యతగా భావించాలే తప్ప నిర్లక్ష్యం వ్యవహరించొద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కొండపాక బీఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, విద్యార్థీ నాయకులు బండి శ్రీకాంత్, ప్రవీణ్, నవాజ్, పంగా మోహన్ బాబు, ఆకుల సతీష్, నిజామోద్దీన్, మిట్టు, రాము పాల్గొన్నారు.

## ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులు



నవతెలంగాణ-చేర్యాల

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత నెల 28న నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ముస్త్యాల ఆదర్శ పాఠశాల 8,9,10 వ తరగతికి చెందిన విద్యార్థులు ఎన్. స్నేహ, ఎం.భువన తేజ, జి.లోకేష్ పాల్గొని ద్వితీయ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ జె.భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతి పొందిన విద్యార్థుల తోపాటు ఉపాధ్యాయ బృందాన్ని తహసీల్దార్ మహమ్మద్ సమీర్ హమ్మద్ ఖాన్, మండల విద్యా శాఖ అధికారి రచ్చ కిష్టయ్య, ప్రిన్సిపాల్ జె భిక్షం, వైస్ ప్రిన్సిపాల్ కె. నరేందర్ రెడ్డి అభినందించారు.

**ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

మండల పరిధిలోని ముస్త్యాల ఆదర్శ పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి తెలంగాణ గణిత ఫోరం పోటీలో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఆర్. రాహుల్, ఏ. వైష్ణవి, ఎస్. నందిని జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జినుగు భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను,గణిత ఉపాధ్యాయులు వై.చైతన్య, ఐ.ఉమాదేవి,వేణు ప్రసాద్ ను ప్రిన్సిపాల్ తోపాటు వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి అభినందించారు.

## అధికార మాలలే వైషమ్యాలకు కారకులు

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్



నవతెలంగాణ-నంగునూరు

మాలల సింహ గర్జన సభలో ముగ్గురు మాల మనువాదుల రాజకీయ భవిష్యత్తు కోసం మాల మాదిగ, ఉప కులాల మధ్యన వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ ఆరోపించారు. సోమవారం నంగునూరు మండల కేంద్రములో విలేకరు లతో మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా దళితుల్లో వర్గీకరణ జరగాలని, అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు అందరూ సమానంగా పంచుకోవాలని ఉద్యమం చేస్తుంటే కేవలం మాలల్లో ఉండే కొంతమంది ఇలాంటి మనువాదులు రిజర్వే షన్లు మొత్తం మేమే అనుభవి స్తామనే పద్ధతిలో సభలు, సమా వేశాలు పెడుతూ మాలలను రెచ్చగొడుతున్నా రన్నారు. ఈ ముగ్గురు మనువాదులు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును నిండు అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేసి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని చెప్పారన్నారు. ఐనా ఈ ముగ్గురు మనువాదులు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ మాల మాదిగ, ఉప కులాల మధ్యన చిచ్చు పెడుతున్నారని ఆరో పించారు. ఈ సమావేశంలో మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి బొక్కల రాజు, కందికట్ల కిషన్, దేవులపల్లి మహేందర్, నాగిళ్ల రవీందర్. దేవులపల్లి నరసింహ్మా దమ్మగళ్ళ బిక్షపతి, దేవులపల్లి నితిన్ తదితరులు పాల్గొన్నారు

## వరి అవశేషాల యాజమాన్య పద్ధతిపై ప్రదర్శన

- పొద్దు తిరుగుడు సాగు పై శాస్త్ర వేత్తల సలహాలు



నవతెలంగాణ-నంగునూరు

తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో సోమవారం నంగునూరు మండలం కొండం రాజ్ పల్లి గ్రామంలో ప్రొద్దు తిరుగుడు సాగులో వరి అవశేషాల యాజమాన్య పద్ధతి పై ప్రదర్శన నిర్వహించారు. ఏరువాక కేంద్రం తోర్నాల వారి అధ్వర్యంలో ప్రధాన శాస్త్రవేత్త, హెడ్, డా. ఎస్. శ్రీదేవి వరి అవశేషాలను పొలంలో కలియదున్ని ప్రొద్దుతిరుగుడు సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. వరి అవశేషాలను పంట పొల్లలో కాల్చివేయడం వలన గాలి కాలుష్యంతో పాటు మొక్కలోని పోషకాలు కోల్పోతాయని తెలిపారు. శ్రీధర్ యంత్రం ద్వారా వరి కోయకాలు ముక్కలుగా చేయడం వలన మొక్కలోని పోషకాలు నేలలో చేరడం వలన ఎరువుల మోతాదు తగ్గించవచ్చని తెలిపారు. శాస్త్రవేత్త (అగ్రో) డా. డి. శ్వేత, శాస్త్రవేత్త (ఆగ్రో) జీరో టిల్లేజ్ పద్ధతిలో ప్రొద్దు తిరుగుడు సాగులో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించి పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత కూలీల కొరతను అధిగమించడానికి యాంత్రీకరణ ప్రాముఖ్యత పై తెలియజేశారు. శాస్త్రవేత్త డా. పల్లవి పంటల వైవిధ్యీకరణలో నూనెగింజల పాత్ర, ప్రత్యామ్నాయ పంటలు ,వరి మాగాణులలో నూనెగింజల పంటల ఉత్పత్తి గురించి క్లుప్తంగా చెప్పారు. జీరో టిల్లేజ్ పద్ధతిలో ప్రొద్దుతిరుగుడులో కలుపు నివారణ నీటి యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. అనంతరం రైతులు పొలాలను సందర్శించి ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతులకు ప్రొద్దుతిరుగుడు విత్తనాలు అందజేశారు. రైతులు గ్రామస్తులు హాజరయ్యారు.

## సర్వం కోల్పోయిన మాకు న్యాయం చేయండి

- ముంపు గ్రామం మామిడాల ప్రజలు



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడాల ప్రజలు కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు వినతి పత్రం అందించారు. ఆ గ్రామ ప్రజలు తమకు పరిహారం కింద ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని వినతి పత్రంలో సోమవారం తెలపారు. వారు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో మాట్లాడుతూ మాకు ఏడేండ్ల నుంచి కాలయాపన చేస్తున్నారని, న్యాయంగా మాకు రావాల్సిన పరిహారాన్ని మాకు అందించాలని కోరారు. చాలాసార్లు ఎమ్మార్వో ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగామని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మా యందు కనికరపడి మాకు పరిహారం ఇప్పించాలన్నారు. గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం చేయకుండా మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని గోడు వెళ్లబుచ్చుకున్నారు

**-ఈ సమస్యలను పరిష్కరిస్తాం.**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్**

మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై కలెక్టర్‌తో మాట్లాడుతానన్నారు. మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయంగా రావలసిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారం ఇప్పిస్తామని అడిషనల్ కలెక్టర్ అన్నారు.

## గణితం జీవితంలో ఒక భాగం

- మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

గణితం జీవితంలో ఒక భాగమని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. సోమవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. నంగునూరు ఉన్నత పాఠశాల సముదాయ(కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ దేశ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం వేగం, ఖచ్చితత్వాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. గణితంలో ప్రతిభ కనబరిచిన వారు మిగిలిన విషయాల్లోనూ ప్రతిభ చూపుతారని తెలిపారు. విద్యార్థులు ప్రతిభా పరీక్షలను రాయడం ద్వారా తమలోని అభ్యసన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద లక్ష్యం పెట్టుకుని అందుకనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, నాగార్జునరెడ్డి, తెలంగాణ గణిత ఫోరం మండల శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ లతో కలిసి గణిత ప్రతిభా పరీక్షా పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, వంశీకృష్ణ, రాజు, అంబిక, చిప్ప దత్త్వాద్రి, యుగంధర్ రావు, ఎండి అహ్మద్, సంగీత తదితరులు హాజరయ్యారు. ఈ ప్రతిభా పరీక్షలో గడ్డం లిఖిత్ రెడ్డి(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు), పిల్లి శ్రీజ(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెట) మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని నిలిచారు. బెజుగామ అనుస్మిత(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్ల మల్యాల) ద్వితీయ స్థానాన్ని పొందారు. విజేతలకు ధ్రువ పత్రాలను, మెమెంటోలు అందించారు.

## సృజనాత్మకతను పెంచేదే గణితం



నవతెలంగాణ -ములుగు

గణితం నేర్చుకోవడం వలన విద్యార్థులలో తార్కిక ఆలోచన, సృజనాత్మకత పెరుగుతుందని అందుకే విద్యార్థులు గణితం పట్ల అభిరుచి పెంచుకొని నేర్చుకోవాలని మండల విద్య అధికారి ఉదయ భాస్కర్ రెడ్డి సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన జయంతి సందర్భంగా అన్నారు. అదేవిధంగా గణితం నిజ జీవితంలో సమస్యల పరిష్కారాలనులను చూపుతుందని జిల్లా టీఎంఎఫ్ అధ్యక్షులు వి.సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష ములుగు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎంఎఫ్ ములుగు ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ప్రతిభ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానంలో కే. సాయిశ్రీ, జెడ్పీహెచ్ఎస్ సింగన్న గూడ. ద్వితీయ స్థానం ఎం. అర్చన జెడ్పీహెచ్ఎస్ సింగన్న గూడ.తృతీయ స్థానం ఎస్.అరవింద్ జెడ్పీహెచ్ఎస్ కొట్యాల, తెలుగు మీడియం విభాగం నుంచి ప్రథమ స్థానం ఎమ్. శ్రీఇందు జెడ్పీహెచ్ఎస్ ములుగు, ద్వితీయ స్థానం వై. వైష్ణవి జెడ్పీహెచ్ఎస్ ములుగు తృతీయ స్థానం ఎస్.నందు జెడ్పీహెచ్ ఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీలు గెలుపొందారు. విజేతకు పీఆర్టీయూ ములుగు శాఖ సౌజన్యంతో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ ములుగు మండల బాధ్యులు వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్. శ్రీనివాస్ రెడ్డి ,ఈ.శ్రీనివాస్, భార్గవ రెడ్డి, పీఆర్టీయూ ములుగు మండల అధ్యక్షులు పి .శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

- హెచ్ఈ వెంకటలక్ష్మి

**నవతెలంగాణ-అక్కన్నపేట**



ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెచ్ఈ వెంకటలక్ష్మి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏఎన్ఎం సారమ్మ ఆధ్వర్యంలో కుష్టు, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పౌష్టికాహారం తినాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయని, ప్రతినెల ప్రభుత్వ దవాఖానాకు వెళ్లి పరీక్షలు చేసుకోవాలని తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తిని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సీహెచ్ ఓ చందర్ నాయక్, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య, ఏఎన్ఎం సుజాత, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండ్ల స్వామి

**నవతెలంగాణ-గజ్వేల్**




జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణం వల్ల సర్వం కోల్పోయిన నిర్వాసితులకు రావాల్సిన పెండింగ్ ప్యాకేజీలు, నష్ట పరిహారాలు, నిర్వాసితుల కాలనీలలో మౌలిక వసతుల, సౌకర్యాలపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా మూడో మహాసభ డిమాండ్ చేసిందని పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి అన్నారు. సోమవారం ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితులకు అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం చేస్తే పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకుంటామని అన్నారు. నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీలు, పరిహారాలు, సౌకర్యాల ఏర్పాటు చేయాలన్నారు. వీలైనంత త్వరగా అధికారులు చర్యలు తీసుకొని పరిష్కరించాలన్నారు.

## స్టేనోగ్రాఫర్ దరఖాస్తుకు గడువు పొడిగింపు

**నవతెలంగాణ-సిద్దిపేట**

స్టేనోగ్రాఫర్ ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తుల స్వీకరణ చివరి తేదిని ఈనెల 20 వరకు పొడిగించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సైనోగ్రాఫర్ పోస్టుకి ఇదివరకే దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేస్కోవాల్సిన అవసరం లేదని అన్నారు.

## పాముకాటుతో పాడిఆవు మృత్యువాత

**నవతెలంగాణ-కోహెడ**



పాముకాటుతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని కాచాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రాచకొండ లక్ష్మీకాంతారావు తెలిపిన వివరాల ప్రకారం రోజులాగానే సోమవారం పొలం వద్ద ఆవును కట్టేశాడు. మధ్యాహ్నం వెళ్లి చూడగా ఆవు మృతిచెంది ఉంది. ఆవును పరిశీలించి పాము కాటుతోనే మృతిచెందిందని రైతు గుర్తించినట్లు తెలిపాడు. ఆవు మృతితో సుమారు రూ.80 వేల వరకు నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విలపించాడు.

## పాఠశాలలను తనిఖీ చేసిన అధికారులు

**నవతెలంగాణ-కోహెడ**



మండలంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, గురుకుల పాఠశాలను తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో పద్మయ్యలు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, పాఠశాలల రికార్డులను, వసతులను గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పలు పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పై అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు ఎండీ మహమూద్, డాక్టర్ నిమ్రా తరుణమ్, ఆర్ఐ సురేందర్, ఉపాధ్యాయులు ఓదేలు, వేణుగోపాల్‌రెడ్డి, నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాగుల తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎత్తి మహేష్, తదితరులు ఉన్నారు.

## పశుపోషణకు తగు జాగ్రత్తలు పాటించాలి

- డాక్టర్ మౌనిక

**నవతెలంగాణ-మిరుదొడ్డి**



పాడి రైతులు తమ పశువుల పోషణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిరుదొడ్డి మండల్ పశువైద్యాధికారి డాక్టర్ మౌనిక సోమవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో పశు గణనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక గర్భస్థ పరీక్ష లు నిర్వహించి తగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పశుపోషణ పై అవగాహన కల్పిస్తూ పాడి పశువులు, పెయ్య దూడలు సకాలంలో ఎదకు వచ్చేలా, చూడి కట్టేలా చూడాలని అన్నారు. ప్రతి పశువుకు వ్యాధి నిరోధిక టీకాలు ఇప్పించుకోవాలని, వాటి పోషణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అబ్దుల్ సత్తార్, గోపాలమిత్రలు లక్ష్మణ్, పరశురాములు, గ్రామ పాడి రైతులు చంద్రయ్య, బాగులు, బాల్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు సన్మానం

**నవతెలంగాణ-జగదేవపూర్**



జగదేవపూర్ గ్రామానికి చెందిన వంటేరు సందీప్ రెడ్డి అనే యువకుడు ఆర్థిక సమస్యలు తట్టుకోలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి కానిస్టేబుల్ లింగం ముదిరాజ్ వెళ్లి తలుపులు పగలగొట్టి ఉరేసుకున్న కిందకు దించి అపస్మారక స్థితిలోకి వెళ్లిన సందీప్ రెడ్డి కి వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లింగం ముదిరాజ్‌ను మంగళవారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు ఆధ్వర్యంలో పలువురు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షులు హేమ సురేష్,మండల మహిళా అధ్యక్షురాలు జయమ్మ, ముదిరాజ్ సంఘం నాయకులు బాలకిషన్, నరేష్, ఏల్లేష్,కిషన్,నర్సింలు, బాలయ్య, రమేష్,రిపోర్టర్ బలరాం,నర్సింలు,రామచంద్రం,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మాడల్ భవనానికి స్థల పరిశీలన

**నవతెలంగాణ- తొగుట**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇల్లు మాడల్ భవన నిర్మాణానికి సోమవారం తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి కలిసి మండల కేంద్రంలో స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన తర్వాత గ్రామాల్లో ఇల్లు లేని వారికి, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాధకిషన్, మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ పగలా కొండల్ రెడ్డి, పబ్బతి మల్లా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సూతరి రమేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ ను అందజేసిన కేరింగ్ హాండ్స్

**నవతెలంగాణ-సిద్దిపేట**



కేరింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు సిద్దిపేట కోర్టుకు దివ్యాంగుల కోసం వీల్ చైర్‌ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి ట్రస్టు సభ్యులు సయ్యద్ అబ్దుల్ వెస్లీ, వజీద్‌లను అభినందించారు.

## కరాటే పోటీల్లో నర్సింలుకు గోల్డ్ మెడల్

**నవతెలంగాణ-కొండపాక**



కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన నర్సింలు సీనియర్ బ్లాక్ బెల్ట్ భాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే పోటీలు పూణేలో జరిగాయి. పోటీల్లో పాల్గొన్న నర్సింలు గోల్డ్ మెడల్ సాధించాడు. ఆయనను గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ సందర్భంగా అభినందించాడు.

## సీఎంను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ



**నవతెలంగాణ -ములుగు**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో కోకా కోల కంపెనీ ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలపై పట్టింపేది..?

- ఏడాది కాలంగా నిల్వ ఉన్న గోడల రంగు డబ్బాలు
- నత్తనడకన మన ఊరు మన బడి అభివృద్ధి పనులు



**నవతెలంగాణ-కోహెడ**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుం దని, ఓ వైపు గొప్పగా చెబుతున్నప్పటికి ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న పాపన పోలేదు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా నూతన హంగులు గా రూపుదిద్దుకోవాల్సిన పాఠశాల, పాత గోడలతో దర్శనమిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం పూర్తిగా నీరుగారుతుందని ఇక్కడి పాఠశాల నిదర్శనంగా మారింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులకు గాను సుమారు రూ.కోటి నిధులు మన ఊరు మన బడి కార్యక్రమంలో వచ్చాయి. ఈ పాఠశాలలో ప్రస్తుతం బాలురు 163, బాలికలు 115 మొత్తం 278 మంది విద్యార్థులు విద్యనభ్యసి స్తున్నారు.

### ఏడాది కాలంగా నిల్వ ఉన్న రంగులు

కోహెడ పాఠశాలలో ఏడాది కాలంగా ప్రభుత్వం నుంచి వచ్చిన రంగులు స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్నాయి. ప్రభుత్వ బిల్లుల చెల్లింపుల పెండింగ్ సమస్యతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏడాది కాలంగా నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. మొదటి విడతలో భాగంగా మండలంలోని పలు పాఠశాలలకు సున్నం వేయడం పూర్తయినప్పటికి ఇప్పటికి హైస్కూల్‌లో పూర్తికాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే ఏడాది కాలంగా నిల్వ ఉన్న రంగులు సైతం పాడయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైన ప్రభుత్వం, అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పూర్తి చేస్తామన్నారు



పై అధికారులకు సమాచారం అందజేశాం. మన ఊరు మన బడి కార్యక్ర మంలో భాగంగా ఇప్పటికే డైనింగ్ హాల్ పూర్తయ్యిం ది. సున్నం ఇంకా వేయలేదు కొద్ది రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా అధికారులు చెప్పారు.

\- ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్

### పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో రెండో విడత పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తాం. ప్రస్తుతం బెజ్జంకి మండలంలో పనులు నడుస్తున్నాయి. గత ఏడాది మొదటి విడత పనులు పూర్తయ్యాయి. కోహెడ పాఠశాలలో కూడ రంగులు వేయిస్తాం.

\- రామస్వామి (జిల్లా కో ఆర్డినేటర్)

## పకడ్బందీగా డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం

- డ్రైనేజీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి
- రూ.90 లక్షలతో మండల కేంద్రంలో ప్రణాళికలు

**నవతెలంగాణ-బెజ్జంకి**



మండల కేంద్రంలో భూములు ఎక్కడిక్కడ కబ్జాలకు గురవ్వడంతో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారిందని, ప్రజలకు తలెత్తిన డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎర్రకుంట తూము వద్ద నుంచి ఎస్సీ కాలనీ వరకు డ్రైనేజీ నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సంబంధిత అధికారులు, నాయకుతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నిర్మాణం చేపట్టాలని ఎంపీఓ మంజులకు సూచించారు. నీటీ పారుదల శాఖ ఈఈ జగన్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, నాయకులు ఒగ్గు దామోదర్, లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**-గదుల నిర్మాణానికి శంకుస్థాపన**

మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో రూ.24 లక్షలతో చేపట్టనున్న గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో డీఈఓ

**నవతెలంగాణ-కొండపాక**



పాఠశాల విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు, శుచి శుభ్రత పాటించి భోజనం అందించాలని సిద్దిపేట డీఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాకలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ కార్మికులకు పలు సూచనలు చేశారు. కార్మికులు శుచి, శుభ్రత పాటిస్తూ వంట చేయాలని, ప్రభుత్వం సూచించిన వంటల మెనూను పాటించాలని అన్నారు. భోజనం వండే ముందు ప్రతిరోజు కిచెన్ షెడ్ పరిసరాలను శుభ్రం చేయాలని, అలాగే వంట వండే పాత్రలను ప్రతిరోజూ వేడి నీరుతో కడగాలన్నారు. అలాగే ప్రతి రోజు బియ్యంను పరిశుభ్రము చేసిన తర్వాత మాత్రమే వంటకు ఉపయోగించాలని, పురుగులు, పుచ్చి పోయిన వాటిని వాడకూడదని తెలిపారు. పరిశుభ్రంగా ఉన్న కూరగాయలను మాత్రమే ఉపయోగించాలన్నారు. పురుగులు ఉన్న వాటిని, మురిగిన వాటిని వాడొద్దని తెలిపారు. వంట నూనె, ఉప్పు, పసుపు, కారం పొడి నాణ్యమైన వాటిని ఉపయోగించాలన్నారు. ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాలకు కొత్త వంట పాత్రలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన బిల్లు ఇప్పటికే చెల్లించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మధ్యాహ్న భోజన చేయాలని ప్రధానోపాధ్యాయులకు టేస్ట్ కమిటీ వేయాలని సూచించారు. దీనికోసం ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు కమిటీ టేస్ట్ చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంకల్పంతో ఎంతటీ కార్యమైనా సాధ్యం

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె. రంగాచారి

**నవతెలంగాణ-సిద్దిపేట**



సిద్దిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు యాదవ రెడ్డి 60 ఏండ్ల వయసులో కూడా సిద్దిపేట నుంచి శబరిమల పాదయాత్ర పూర్తి చేయడం గొప్ప విషయమని, సంకల్పం ఉంటే ఎంత గొప్ప కార్యమైనా సాధించవచ్చు అని సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి అన్నారు. సిద్దిపేట నుంచి శబరిమల వరకు పాదయాత్రగా వెళ్లిన యాదవ రెడ్డి పాదయాత్ర ముగించుకుని సోమవారం సాయంత్రం సిద్దిపేటకు చేరుకున్నారు. సిద్దిపేటకు వచ్చిన ఆయనకు జర్నలిస్టు నాయకులు ఘన స్వాగతం పలికి, సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర కొనసాగిన 45 రోజులు అయ్యప్ప తమకు అండగా ఉన్నాడన్నారు. తమ పాదయాత్రకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మండల స్థాయి గణితశాస్త్ర ప్రతిభ పరీక్ష..





**నవతెలంగాణ-బెజ్జంకి**

ప్రజా ప్రభుత్వ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యాశాఖ అధ్వర్యంలో మండల స్థాయి గణితశాస్త్ర ప్రతిభ పరీక్షలు నిర్వహించినట్టు ఏంఈఓ మాలతి సోమవారం తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన హర్షిత(ప్రథమ), శ్రావ్య(బేగంపేట), అక్షిత(కేజీబీవీ), దనుశ్, కావ్య, రక్షిత(ఆదర్శ)విద్యాలయాల విద్యార్థులకు ఎంఈఓ ప్రశంస పత్రాలందజేశారు. అయా పాఠశాలల భోధన సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ- తొగుట**

గణిత టాలెంట్ టెస్ట్‌లో ఉన్నత పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారని ప్రధానోపాధ్యాయు లు ఏ. ఉపేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ 6 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం అధ్వర్యంలో మండల శాఖ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు ముగ్గురు చొప్పున, కేజీబీవీ, టీజీడబ్ల్యూఆర్ఐఈఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ఉన్నత పాఠశాలల విభాగం నుంచి విజేతలుగా ప్రథమ, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడికందుల విద్యార్థులు ఏ. పవన్ కుమార్, ఏ. స్రవంతి తృతీయ స్థానంలో, ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి.అక్షయ్ కుమార్, వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి.శ్రీకాంత్‌లు విజేతలుగా నిలిచారు. టీజీడబ్ల్యూఆర్ఐఈఎస్ పాటశాల నుంచి విజేతలుగా ప్రథమ పి.తులసి, ద్వితీయ కే.కళ్యాణి, తృతీయ బి.శిబ్బలు విజేతలుగా నిలిచారు. విజేతలందరికీ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-సిద్దిపేట**

యూఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలో ఈనెల 14, 15న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి, మధులు కోరారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నూతన విద్య విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి, ప్రభుత్వ విద్యారంగానికి సమానంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యారంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ, డబ్బులు ఉన్నవారికి ఒక రకమైన పాఠశాలల్లో, డబ్బులు లేని వారికి ఇంకో రకమైన పాఠశాలలో విద్య అందే విధంగా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర విద్యారంగ సమస్యల పైన ఈ మహాసభలో చర్చించి, రాబోవు రోజుల్లో నిర్వహించబోయే ఉద్యమ కార్యచరణని రూపొందించడం కోసం ఈ మహాసభ వేదిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు హేమంత్, ప్రకాష్, నరేష్, ప్రసాద్, జీవన్, అజయ్, పాల్గొన్నారు.




## ప్రొద్దు తిరుగుడు సాగుపై క్షేత్ర ప్రదర్శన

**నవతెలంగాణ-అక్కన్నపేట**



అక్కన్నపేట మండలం చౌటకుంట తండాలో ప్రొద్దుతిరుగుడు సాగులో వరి అవశేషాల యజమాన్య పద్ధతిపై ప్రదర్శన కార్యక్రమాన్ని సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో ఏరువాక కేంద్రం తొర్నాల శాస్త్రవేత్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం, తొర్నాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. శ్రీదేవి వరి అవశేషాలను పొలములో కళ్యాణి పొద్దుతిరుగుడు సాగు చేయడం వల్ల కలిగే లాభాలపై రైతులకు వివరించారు. వరి అవశేషాలను పంట పొలాల్లో కాల్చి వేయడం వల్ల గాలి కాలుష్యంతో పాటు మొక్కలోని పోషకాలు కోల్పోతాయని తెలియజేశారు. శ్రెడ్డర్ యంత్రం ద్వారా వరి కోయలు ముక్కలు ముక్కలుగా చేయడం వలన మొక్కలోని పోషకాలు నేలలో చేరడం వల్ల ఎరువుల మోతాదు తగ్గించవచ్చని తెలిపారు. పంటల వైవిధ్యాకరణలో నూనె గింజల పాత్ర, ప్రత్యామ్నాయ పంటలు, వరి మగనులలో నూనె గింజల పంటల ఉత్పత్తి గురించి డాక్టర్ పల్లవి శాస్త్రవేత్త రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రవి, చొక్కయ, మోబి తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతో మేలు

- ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

**నవతెలంగాణ-రాయపోల్**



నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని టెంకంపేట గ్రామానికి చెందిన తిరుపతి కోటేష్ రూ.38 వేలు, పెద్దోళ్ల రమేష్ రూ.19,500 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైట్క ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఆదుకోవడం కోసం ఈ చెక్కులు అందజేశామన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెంకంపేట మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాల్ రెడ్డి, తిరుపతి కోటేష్, పెద్దోల్ల రమేష్, పెద్దోల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు క్రీడలను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-మర్కుక్**



సీఎం కప్పు-2024 క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీడీవో అఫ్జలుద్దీన్ అన్నారు. మండల కేంద్రం మర్కుక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7, 8వ తేదీల్లో సీఎం కప్-2024 క్రీడలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని క్రీడాకరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం పోటీలకు సంబందిచిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట రాములు,ఎంపీవో రాజలింగం, ఉపాధ్యాయులు వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తాం

- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు జయరాం చందర్

**నవతెలంగాణ-చేర్యాల**



తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివారిస్తామని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరాం చందర్ తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలో సోమవారం తెలుగు యువత అధికార ప్రతినిధి ఒగ్గురాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణను గుర్తు చేస్తూ రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని అన్నారు. తెలంగాణలో పార్టీ తీసుకోబోయే నిర్ణయాలను గ్రహించి పెద్ద ఎత్తులో పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎల శ్రీనివాస్, అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి నంగి శ్రీరాములు, ఎండి. ఎక్బాల్, పాము శివలింగం, నర్ర గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

**నవతెలంగాణ-మర్కుక్**



గణిత మెలుకువలు ప్రతి విద్యార్థి అభ్యాసం చేయాలని, గణితంలో కచ్చితత్వం, వేగం అలవర్చుకోవాలని, మర్కుక్ ఎంఈవో వెంకట రాములు అన్మారు. సోమవారం తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం, మర్కుక్ మండలం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్‌లో మండల స్థాయి టాలెంట్ పరీక్షను మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్‌లో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత సాధనకు పునాదులైన చతుర్విధ ప్రక్రియలు కూడిక తీసివేత గుణకారం బాగాహారాలు సాధన చేయాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్ , బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు, గణిత మండల ఫోరం కన్వీనర్ ఏ. నాగేశ్వరరావు, మర్కుక్ పాఠశాల గణిత ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్, భూజాత, పాములపర్తి గణిత ఉపాధ్యాయులు నరోత్తం రెడ్డి, సైదులు దామరకుంట గణిత ఉపాధ్యాయులు కేశవరెడ్డి, రమాకాంతారావు, వందన గణేష్, రమేష్, సిద్దయ్య సీఆర్పీ బాదవత్ లచ్చిరాం నాయక్ తదితరులున్నారు

## సదానంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



**నవతెలంగాణ-మిరుదొడ్డి**
శ్రీ సదానంద ఆశ్రమంలో పురోహితులు రాజ పున్నయ్య శర్మ గారి ఆధ్వర్యంలో మాస పూజ కార్యక్రమం సందర్భంగా పాదుకా పూజ , శివాభిషేకం, పుష్పార్చన, హారతి ,అన్న ప్రసాద వితరణ జరిగినది. మాస పూజలో పాల్గొన్న భక్తులకు స్వామివారి అనుగ్రహంతో పాటు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, కలుగుతాయని పురోహితులు తెలిపారు. పూజా కార్యక్రమంలో రమేష్ శర్మ, ప్రణీత్ భరద్వాజ్ శర్మ, స్వామివారి శిష్య బృందం శివకుమార్ మల్లయ్య అంజిరెడ్డి యాదయ్య భజన బృందం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పోలి పాడ్యమి దీపారాధన



**నవతెలంగాణ-గజ్వేల్**
కార్తీకమాసం నెల రోజుల పాటు రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం మహాశివునికి అభిషేకాలు నిర్వహించారు. అనంత రం చివరి రోజైన పోలి పాడ్యమి సందర్భంగా ప్రవహించే నది తీరనా గంగలో అరటి డోప్పలో దీపాలు వెలిగించి నదిలో వదిలిపెట్టడం శ్రేష్టమని సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం గజ్వేల్ పట్టణం పాండవుల చెరువులో వదిలిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి పుణ్యాల ఫలితమే ఈ కార్తీకమాసం అన్నారు. శివునికి శ్రేష్ఠమైన ఈ మాసం అంతా కూడ అన్ని దేవాలయాలకు భక్తులు కార్తీక దీపారాధన చేసి భగవంతుణ్ణి వేడుకున్నరన్నారు. నది తీరనా సోమవారం దీపం సమర్పించడం శ్రేష్టం అన్నారు.

## సీఎంను కలిసిన నాయిని



**నవతెలంగాణ-గజ్వేల్**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పీసీసీ ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి కలిసి పూల మొక్క అందించారు.సోమవారం ములుగు మండలం బండ మైలారం జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయనను కలిశారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకపోవాలని సీఎం సూచించినట్లు ఆయన తెలిపారు.



## సీఎంకు స్వాగతం పలికిన పూజల హరికృష్ణ

**నవతెలంగాణ-సిద్దిపేట**
కోక కోల కంపెనీనీ ప్రారంభించడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ శాలువా కప్పి స్వాగతం పలికారు.

# యాసంగి సాగుకు సంసిద్ధత కావాలి

- **దొమ్మాట వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్**



**నవతెలంగాణ-దౌల్తాబాద్**
యాసాగి సాగుకు అన్నదాతలు సన్నద్ధమవుతున్న వేళ వ్యవసాయ అధికారులు కీలక సూచనలు చేయడం జరుగుతుందని దొమ్మాట వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండలం దొమ్మాట గ్రామంలో నారుమడి వరి తుకానికి ఏర్పాట్లు చేస్తున్న రైతులకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి వరి పంట పండించే రైతులు నారుమడి పై చలి ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. యాజమాన్య పద్ధతుల ద్వారా వరి నారును తెగుళ్ల నుంచి కాపాడుకోవాలని ఊరూరా అవగాహన కల్పిస్తున్నాం. వరిని చలి నుంచి రక్షించుకోవడం, మందుల పిచికారీ తదితరాలపై అధికారులు చెబుతున్న సూచనలు, సలహాలు.

**చలి దృష్ట్యా యాజమాన్య పద్ధతులు తప్పనిసరి**
**యాసంగిలో వంగడాల ఎంపిక ముఖ్యం**
**నారుపై చలి ప్రభావం పడకుండా చూడాలి**

వానకాలం పంట కోతలు పూర్తయిన వెంటనే రైతులు యాసంగి పంటకు దుక్కులు దున్ని నారుమడులు సిద్ధం చేసుకుంటుంటారు. నారు పోసుకునే ముందు ఆ మడికి సరిపడా సుమారు రెండు క్వింటాళ్లు బాగా మాగిన పశువులు లేదా కోళ్ల ఎరువుతోపాటు కిలో వరకు జింక్ సల్ఫేట్ వేసుకోవాలి. యాసంగిలో రైతులు ఎక్కువగా దొడ్డు రకం వరి సాగుకు మొగ్గు చూపుతుంటారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటిలభ్యతను దృష్టిలో ఉంచుకొని స్వల్పకాలిక రకాలైన సన్నాలు సాగు చేయాలి. స్వల్పకాలిక రకాలైన (120-190 రోజుల పంట కాలం) కూనారం సన్నాలు ( కేఏ న్ఎం-118), జగిత్యాల రైస్-1( జేజీఎల్ - 24423), వంటి రకాలు వేసుకోవాలి. రైతులకు నవంబరు 15 నుంచి డిసెంబర్ 20 మధ్యలో నారు పోసుకుంటే మేలుగా ఉండడంతోపాటు చలి ఉధృతిని బట్టి పంట కాలం 10 నుంచి 15 రోజులకు పెరిగే అవకాశం ఉంటుంది. నారుమడిలో మండె కట్టిన విత్తనాలను వేయడం తప్పనిసరిగా అలవాటు చేసుకుంటే బాగుంటుంది. భాస్వరాన్ని రెట్టింపు మెతాదులో వేసుకొని రాత్రిపూట నారుమడిలో నీళ్లు లేకుంటే చలి ప్రభావం మొక్కలపై తగ్గుతుంది. కాబట్టి ప్రతిరోజూ ఉదయం, పగటిపూట వెచ్చని నీటిని పెట్టి సాయంత్రం తీసివేయాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడి చుట్టూ ఒక అడుగు ఎత్తులో పలుచని పాలిథిన్ షీట్ లేదా ఖాళీ ఎరువుల సంచులతో కుట్టిన పట్టాలను సాయంత్రం వేలలో కప్పి ఉదయం పూట తీసివేయాలి. నీరు పెట్టటానికి, తీయటానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేసి ఎత్తు -నారుమళ్ళను తయారు చేస్తే మంచిది. 2 గుంటల (ఐదు సెంట్లు) నారుమడికి 2 కిలోల నత్రజని (1కిలో విత్తనం చల్లేముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు), 1 కిలో భాస్వరం,1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేసుకోవాలి. పశువుల పేడను లేదా సేంద్రియ ఎరువులను దుక్కిలో వేయడం చాలా మంచిది. మొలక కట్టిన విత్తనాన్ని చల్లి, మొదట్లో (7 రోజులు) ఆరు తడులు ఇచ్చి, ఆ తర్వాత మొక్క దశలో పలుచగా (2-3 సెం.మీ.,) నీరు ఉంచాలి. జింకు లోపంకు లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేటు కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. మెట్ట నారుమడిలో ఇనుప ధాతు లోపాన్ని గుర్తిస్తే సరిచేయాలి. మొక్క వయసు , ఎదుగుదలను బట్టి 2 నుంచి 5 గ్రా. అన్నభేది ం0.5 నుంచి 1 గ్రా. నిమ్మ ఉప్పు లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. నారు పీకే వారం రోజుల ముందు గుంట నారుమడికి (2.5 సెంట్లకు) 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఇసుకలో కలిపి చల్లి పలుచగా నీరుంచాలి. అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నాట్లు ఆలస్యమయ్యే ప్రదేశాల్లో రెండవ సారి నత్రజనిని ఆలస్యంగా వేసి నారు ముదరకుండా చూడాలి. ఈ పరిస్థితుల్లో తామర పురుగులను నివారిం చాలి. నారుమడిలో కలుపు నివారణకు బ్యూటాక్లోర్ లేదా ప్రెటిలాక్లోర్ 25 మి.లీ. ఎకరాకు సరిపడా నారుమడికి 5 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 8-10 రోజులకు పిచికారి చెయ్యాలి. బిస్పైరిబాక్ సోడియం కలుపు మందును 0.5 మి.లీ.ఒక లీటరు నీటికి చొప్పు న కలిపి విత్తిన 8- 10 రోజులకు పిచికారి చెయ్యాలి. ఇలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన వరి పంట లో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.

# ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీల నిర్వహణ



**నవతెలంగాణ-నార్సింగి**
ప్రజా పాలన విజయోత్స వాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీలను స్థానిక తహసీల్దార్ షేక్ కరీం, ఎంపీడీఓ ఆనంద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు దేహ దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. క్రీడల తో శరీరానికి అవసరమైన వ్యాయామం అందుతుందని, తద్వారా శరీరం ఆరోగ్యకరంగా మారుతుందని అన్నారు. పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, ఫోన్లలో గేమ్లు ఆడడం కాకుండా శరీరానికి మంచి వ్యాయామాన్ని ఇచ్చే కబడ్డీ, వాలి బాల్, పుట్ బాల్ వంటి ఆటలు ఆడాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో బాలలకు వాలీ బాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు, బాలికలకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని, విద్యార్థులలో చదువుతో పాటు, క్రీడల పట్ల ఆసక్తి పెరగడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ స్వప్న తో పాటు, ఎంఎన్ఓ రామ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో వారంలో జమ

**-వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ**

**నవతెలంగాణ-నార్సింగి**
4వ విడత రుణమాఫీ డబ్బులను ప్రభుత్వం బ్యాంక్ మెయిన్ బ్రాంచ్‌లకు విడుదల చేసిందని, వారం తర్వాత రుణమాఫీ డబ్బులు రైతుల లోన్ అకౌంట్లలో జమ అవుతాయని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు. లిస్ట్‌లో పేరు ఉన్న రైతులు బ్యాంక్‌లో డబ్బులు పడలేదని ఆందోళన పడవద్దని అన్నారు. రేషన్ కార్డు లేకుండా వ్యవసాయ అధికారితో ఫోటో దిగిన రైతు కుటుంబాలకు మాత్రమే రుణ మాఫీ జరుగుతున్నదని, ఫోటో దిగిన వారి కుటుంబం అందరి మీద మొత్తం కలిపి రెండు లక్షల పైన వున్న రైతు కుటుంబాలకు ఈ విడతలో రుణమాఫీ జరగడం లేదని వివరించారు. 2 లక్షల పైన రుణం ఉన్న రైతు కుటుంబాలు 2 లక్షల పైచిలుకు డబ్బులు ఎప్పుడు చెల్లించాలన్న విషయం తెలియ జేస్తామన్నారు. రెండు లక్షల పైన రుణం ఉన్న రైతు కుటుంబాలకు 5 వ విడతలో రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. 2 లక్షల లోపు రుణం వున్నా బ్యాంక్, ఆధార్ లో పేర్లు తప్పు పడిన



రైతులు, లేదా పేర్ల లో ఇతర రైతుల పేర్లు మ్యాపింగ్ అయిన రైతు కుటుంబాలకు పేర్లు సవరించిన తర్వాత 5 వ విడతలో రుణమాఫీ జరుగుతుందని, కావున పేర్లు తప్పు పడిన రైతులు ఆందోళన పడవద్దన్నారు. రుణ మాఫీకి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ గ్రూప్‌ల ద్వారా రైతులకు తెలియజేస్తామని తెలిపారు.